రంగారెడ్డి

సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.sa suryaa.com T/TG/2024/1225/9690/1229

పేజీలు : 08 వెల : 04/-

ప్రచురణ : హైదరాబాద్ సంపుటి : 01, సంచిక : 44, ఎడిటర్ : పోలగోని రాజేష్, శనివారం 04-4-2025



సన్నబియ్యం పథకానికి అనూహ్య స్పందన:ఉత్తమ్ 2లో

వక్ఫ్ బిల్లుపై సుప్రీంను ఆశ్రయిస్తాం 2లో


# తెలంగాణలో మెరుగైన విద్యావ్యవస్థ

- రూపకల్పనపై ప్రభుత్వం దృష్టి
- క్షేత్రస్థాయి పరిశీలనతో పాలసీ రూపొందించాలి
- మేధావులు, అధికారులు, ఎన్జీవోలత సమీక్ష
- కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సిఎం రేవంత్ సమీక్ష



**హైదరాబాద్,ఏప్రిల్ 4:** తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన విద్యావ్యవస్థ రూపకల్పనకు ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా సమగ్ర విధాన పత్రం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత వ్యయమైనా వెనుకాడమని సీఎం తెలిపారు. మనకు ఉన్న వనరులు సద్వినియోగం చేసుకోవాలని, విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలని సీఎం సూచించారు. క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా విధానపత్రం ఉండాలని,అదే సమయంలో అది ఆచరణకు దూరంగా ఉండకుండా చూసుకోవాలని సీఎం హితవు పలికారు.ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాలు.. తీసుకురావల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ రూమ్‌లో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. విద్యా రంగానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీల నిర్మాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు. ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలపడుతుందని.. ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మరింత మెరుగ్గా రాణించగలరని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ప్రాథమిక విద్య స్థాయిలో ఎలాంటి సంస్కరణలు అవసరమన్న అంశంపై చర్చించారు. జీవన ప్రమాణాలు పెంచే విధంగా విద్యావిధానం ఉండాలని అధికారులకు సూచించారు. భాషతోపాటు–, విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం

మిగతా 2లో



# హిందువుల రక్షణపై దృష్టి పెట్టండి

- బంగ్లా నేతకు ప్రధాని మోడీ హెచ్చరిక లాంటి సూచన
- వక్ఫ్ బిల్లు ఆమోదంపై ప్రధాని హర్షం
- చారిత్రాత్మక మలుపు అని పేర్కొన్న మోడీ

**బ్యాంకాక్,ఏప్రిల్ 4:** బంగ్లాదేశ్‌లో హిందువుల రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని భారత్ కోరింది. ఈ మేరకు థాయిలాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాధినేత యూనస్‌తో భేటీలో నిర్మొహమాటంగా ఈ విషయం చెప్పారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి మహ్మద్ యూనస్, భారత ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. థాయ్‌లాండ్ బ్యాంకాక్‌లో 6వ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశంలో ఇరువురు నాయకులు సమావేశమయ్యారు. రెండు దేశాల మధ్య సానుకూల, నిర్మాణాత్మక సంబంధం అవసరారన్ని ప్రధాని మోడీ యూనస్‌కి తెలియజేశారు. అదే సమయంలో పర్యావరణాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడటాన్ని నివారించాలని కోరారని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ విలేకరుల సమావేశంలో చెప్పారు. భారతదేశంలోని ఈశాన్య రాష్ట్రాల గురించి యూనస్ వ్యాఖ్యలు చేసిన కొన్ని రోజుల తర్వాత ప్రధాని మోడీ నుంచి యూనస్‌కి హెచ్చరిక లాంటి సూచన రావడం గమనార్హం. ఇటీవల

మిగతా 2లో

# ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో కేసీఆర్ భేటీ

**రజతోత్సవ సభ ఏర్పాటు.. కార్యక్రమాలపై దిశానిర్దేశం**




**హైదరాబాద్, ఏప్రిల్4:** హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల నేతలతో మాజీ సీఎం , బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశం అయ్యారు. ఎర్రవల్లిలోని తన నివాసంలో బీఆర్ఎస్ నేతలతో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ రజతోత్సవ కార్యక్రమాలపై బీఆర్ఎస్ నేతలతో చర్చించారు. వరంగల్‌లో ఏర్పాటు చేయబోయే మహాసభకు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్యకర్తలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయట్లేదని..హామీలు అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నేతలకు కేసీఆర్ చెప్పినట్టు తెలుస్తోంది. ప్రభుత్వ వైఫల్యాలని ఎప్పటికప్పుడూ ఎంగడుతూ..ప్రజలకు అండగా ఉండాలని

మిగతా 2లో

# జింకలపై కుక్కల దాడి ఎంతో కలిచివేసింది

**- గతంలో ఇలాంటి ఘటనలు చూశామా..? : కేటీఆర్**



**హైదరాబాద్,ఏప్రిల్4:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో కుక్కల దాడిలో ఓ జింక ప్రాణాలు కోల్పోయిన సంఘటన ఎంతోగానో కలిసివేసిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఇదివరకు ఇలాంటి ఘటనలు ఎప్పుడైనా హెచ్‌సీయూలో చూశామా అని కాంగ్రెస్‌ను ఆయన నిలదీశారు. ఈ రక్తపు మరకలు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేతికే అంటాయని కేటీఆర్ పేర్కొన్నారు. అత్యాశతో కూడిన కాంగ్రెస్ ప్రభుత్వం జింకలకు నెలవైన కంచ గచ్చిబౌలి భూములను ధ్వంసం చేసింది. దీంతో ఆ ప్రాంతంలో కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తూ జింకను చంపాయి. కంచ గచ్చిబౌలి మినీ ఫారెస్ట్‌ను రేవంత్ రెడ్డి బుద్ధిహీనంగా ధ్వంసం చేయడం వల్ల విలువైన వృక్ష, జంతుజాలం నష్టపోయింది అని కేటీఆర్ పేర్కొన్నారు. వన్యప్రాణుల ఈ దారుణ హత్యపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టును అభ్యర్థిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. కంచ గచ్చిబౌలిలో 100 ఎకరాల్లో చెట్లను నరికివేయడంతో.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ హాస్టల్ వైపు జింక వచ్చింది. జింకను చూసిన కుక్కలు

మిగతా 2లో

# పాలనను నిలదీస్తే జైలుకు పంపుతారా..?

- సోషల్ మీడియాపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు : హరీశ్‌రావు



**హైదరాబాద్, ఏప్రిల్:** సీఎం రేవంత్ పాలనను నిలదీసే వారిపై అక్రమ కేసులు పెడుతూ జైలుకు పంపిస్తున్నారని.. ముఖ్యంగా బీఆర్ఎస్ సోషల్‌మీడియాపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు మండిపడ్డారు. ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. హెచ్‌సీయూ విషయంలో ప్రభుత్వాన్ని నిలదీసినందుకు విద్యార్థులు, బీఆర్ఎస్ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్‌పై అక్రమ కేసులు బనాయించడం సరికాదన్నారు నేడు నల్లగొండ జిల్లా, మర్తినేని గూడెం మాజీ సర్పంచ్ బండమీది రామును అక్రమంగా పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. ఇలా ఎంతమందిపై కేసులు పెట్టుకుంటూ వెళ్తారు రేవంత్ రెడ్డి.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా? సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కేసులు పెడతారా? ఇదెక్కడి ప్రజాస్వామ్యం? ఇదేం

మిగతా 2లో

# కంచ గచ్చిబౌలి భూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు



- సచివాలయంలో మంత్రుల కమిటీ భేటీ
- సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో కార్యాచరణ

**హైదరాబాద్, ఏప్రిల్4:** హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై శుక్రవారం సచివాలయంలో మంత్రుల కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతికుమారి భేటీ అయ్యారు. ఇప్పటికే ముగ్గురు మంత్రులతో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీలో భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. కోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకుంటామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. సీఎస్, రెవెన్యూ ,జీహెచ్ఎంసీ,అటవీ ,హెచ్ఎండీఏ ఇతర ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం అయ్యారు. ఒకటి రెండు రోజుల్లో విద్యార్థి సంఘాలు, పౌర సంఘాలు

మిగతా 2లో



# శ్రీరామనవమి శోభాయాత్రకు భారీ బందోబస్తు

**- ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న నగర పోలీసులు**

**- సమన్వయ సమావేశంలో సిపి వెల్లడి**


**హైదరాబాద్,ఏప్రిల్ 4:** నగరంలో నిర్వహించే శ్రీరామ నవమి శోభాయాత్ర సందర్భంగా పోలీసులు ప్రత్యేక చర్యలతో పాటు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. నగరంలో నిర్వహించే శోభాయాత్రకు దేశ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, శోభాయాత్రను శాంతియుతంగా, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నగర సీపీ సీవీ ఆనంద్ సూచించారు. శ్రీరామనవమి శోభా యాత్ర సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ శాఖల అధికారులతో సీతారాంబాగ్‌లోని ద్రౌపది గార్డెన్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో

మిగతా 2లో

# వక్ఫ్ బిల్లుపై సుప్రీంను ఆశ్రయిస్తాం

2లో

**- కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ వెల్లడి**



# తెలంగాణలో మెరుగైన విద్యావ్యవస్థ

పెరిగేలా ఈ పాలసీ ఉండాలన్నారు. ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం ఎంత ఖర్చయినా కాంగ్రెస్ ప్రభుత్వం వెనకాడబోదన్నారు. అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావల్సిన మార్పులపై సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి మెరుగైన విధాన పత్రం రూపొందించాలని సీఎం సూచించారు. వివిధ రాష్ట్రాల్లోని పర్యటనలు, ఆయా రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ప్రాథమిక విద్యలో అనుసరిస్తున్న విధానాలను విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. 1960 దశకం నుంచి ప్రస్తుతం వరకు విద్యా వ్యవస్థలోని తీసుకువచ్చిన పలు సంస్కరణలు క్రమేణా విద్యార్థుల సృజనాత్మక శక్తి, ఆలోచనా ధోరణిని ఎలా హరించి వేశాయో ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ వివరించారు. విద్యా వ్యవస్థలో మార్పులకు పరీక్షల విధానం, పాఠశాలల్లో తనిఖీలు, జీవన నైపుణ్యాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ప్రాథమిక విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్‌రావు, చారకొండ వెంకటేష్, కె.జ్యోత్స్న శివారెడ్డి, పలు ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న విశ్రాంత ఐఏఎస్ అధికారి జయప్రకాశ్ నారాయణ పలు కీలక సూచనలు చేశారు.
విద్యా వ్యవస్థలో 1960 నుంచి చోటు- చేసుకున్న మార్పులు ఏవిధంగా నష్టం కలిగించాయో వివరించారు. బోధన ప్రమాణాలు ఏవిధంగా ఉండాలన్న దానిపై పలు సూచనలు చేశారు. ఆయనతోపాటు- సీనియర్ నేత కె.కేశవరావు కూడా కొన్ని సూచలను చేశారు. వీటన్నింటినీ క్రోడీకరిస్తూ ఆచరణయోగ్యమైన పాలసీని తయారు చేయాలని సీఎం విద్యాశాఖను ఆదేశించారు.

# హిందువుల రక్షణపై దృష్టి పెట్టండి

ఈశాన్య రాష్ట్రాలలోకి మీ ప్రభావాన్ని విస్తరించాలని చైనాను యూనస్ కోరుతున్న వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. యూనస్ తీరుపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తాజాగా, మోడీ-యూనస్ భేటీలో బంగ్లాదేశ్‌తో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి భారత్ నిబద్ధతను ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. గతేడాది షేక్ హసీనా పదవి నుంచి దిగిపోయినప్పటి నుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. బంగ్లాదేశ్ వ్యాప్తంగా హిందువులు, ఇతర మైనారిటీలపై దాడులు జరిగాయి. ఈ దాడుల పట్ల భారత్ తన అభ్యంతరాన్ని బంగ్లాదేశ్‌కి తెలిపింది. దాడులను అడ్డుకోవాలని సూచించింది. ఈ భేటీలో ప్రజాస్వామ్య, స్థిరమైన, శాంతియుత, ప్రగతిశీల, సమ్మిళిత బంగ్లాదేశ్‌కు భారతదేశం మద్దతు ఇస్తుందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.
బంగ్లాదేశ్‌తో సానుకూల మరియు నిర్మాణాత్మక సంబంధాన్ని ఏర్పరచుకోవాలనే భారతదేశం ఆకాంక్షను ప్రొఫెసర్ యూనస్ నొక్కిచెప్పారని మిస్రి అన్నారు. సరిహద్దు భద్రతపై ఇద్దరు నేతలు చర్చించారు. అక్రమ చొరబాటు-లను నిరోధించడానికి చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రధాని మోదీ చెప్పారు. బంగ్లాదేశ్ లోని హిందువులు సహా మైనారిటీ-ల భద్రతపై ప్రధాని తన ఆందోళన వ్యక్తం చేసినట్లు- మిస్రీ వెల్లడించారు.
: వక్ఫ్ సవరణ బిల్లు-2025 ఎట్టకేలకు పార్లమెంటు ఆమోదం పొందడంతో ప్రధాని మోడీ హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రక ఆవశ్యకత ఉన్న బిల్లు అని తెలిపారు. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతో పాటు-అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాల నడుమ ఉభయ సభలు ఈ బిల్లును ఆమోదించాయి. తొలుత బుధవారం సుదీర్ఘ చర్చ అనంతరం లోక్‌సభ ఆమోదించగా, గురువారం కూడా రాజ్యసభలో 12 గంటల పాటు చర్చించిన తరవాత బిల్లు ఆమోదం పొందింది. దీనిపై తాజాగా ప్రధాని మోదీ స్పందించారు. ఇదో చరిత్రాత్మక మలుపు అని హర్షం వ్యక్తంచేశారు.
కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం లోపించిందని పేర్కొన్న ఆయన.. తాజా బిల్లుతో ఇన్నాళ్లు అట్టడుగున ఉండిపోయిన వర్గాలకు మేలు చేకూరుతుందని వ్యాఖ్యానించారు. వారి గళం వినిపించే అవకాశం దక్కుతుందని పేర్కొన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో జవాబుదారీతనం, పారదర్శకత లోపించాయి. ముఖ్యంగా ముస్లిం మహిళలు, పేద ముస్లింల ప్రయోజనాలను దెబ్బతీసింది. ఇప్పుడు పార్లమెంట్‌లో ఆమోదం లభించడంతో వారి హక్కులకు భద్రత లభించినట్లయ్యింది. ఈ బిల్లుతో ఇప్పుడు సామాజిక న్యాయం జరిగే ఓ ఆధునిక యుగంలోకి మనం ప్రవేశిస్తున్నాం. ప్రతి పౌరుడి గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వడానికి మేం కట్టు-బడి ఉన్నాం. ఇదే మార్గంలో పయనిస్తూ బలమైన, సమ్మిళిత భారత్‌ను కలిసి నిర్మిద్దామని ప్రధాని పిలుపునిచ్చారు. ప్రస్తుతం బిమ్‌స్టెక్ సదస్సు నిమిత్తం థాయ్‌లాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ దీనిపై 'ఎక్స్' వేదికగా స్పందించారు.
వక్ఫ్ సవరణ బిల్లు, ముసల్మాన్ వక్ఫ్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలపడం ఓ చరిత్రాత్మక మలుపు అని పేర్కొన్నారు. సామాజిక,ఆర్థిక న్యాయం, పారదర్శకత, సమ్మిళిత వృద్ధి కోసం మన సమష్టి అన్వేషణలో ఓ కీలక ఘట్టం అని అభివర్ణించారు. ఇలాంటి చట్టాల బలోపేతం కోసం సహకరించిన కమిటీ సభ్యులు, చర్చల్లో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులకు కృతజ్ఞతలుతెలిపారు. ఇందులో సవరణల కోసం పార్లమెంటరీ కమిటీకి తమ విలువైన సూచనలు పంపిన పౌరులకు ప్రత్యేక ధన్యవాదాలని ప్రధాని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. సుదీర్ఘ చర్చ తర్వాత బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లు, 'ముసల్మాన్ వక్ఫ్ (ఉపసంహార) బిల్లు'కు.. గురువారం రాజ్యసభ కూడా ఆమోదముద్ర వేసింది.
ఇక, రాష్ట్రపతి సంతకం కోసం ఈ బిల్లులను ప్రభుత్వం పంపించనుంది. అక్కడ ఆమోదం పొందిన తర్వాత చట్టంగా మారనుంది. వక్ఫ్ బిల్లు పేరును...యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫిషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ బిల్లుగా (ఉమీద్-యుఎంఈఈడీ)గా ప్రభుత్వం పేర్కొంది.

# శ్రీరామనవమి శోభాయాత్రకు భారీ బందోబస్తు

సీపీ సీవీ ఆనంద్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ.. శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా 20 వేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశామని తెలిపారు. యాత్రలో షీటీమ్స్, సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేశామన్నారు. శోభాయాత్రను డ్రోన్‌లు, సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూము నుంచి పర్యవేక్షిస్తామని తెలిపారు. సీతారాంబాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు కొనసాగుతున్న శ్రీరామ నవమి శోభా యాత్రలో విగ్రహాల ఎత్తు గురించి జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు, ప్రశాంతంగా జరిగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. యాత్రను మధ్యాహ్నం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ట్రయల్ రన్ చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. నిర్వాహకులు డ్రోన్లను వినియోగించేందుకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. పెద్ద శబ్దాలతో డీజే వినియోగించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్న దృష్ట్యా, సౌండ్ సిస్టం వినియోగించుకోవాలని నిర్వాహకులకు సీపీ సూచించారు. శోభా యాత్ర ప్రశాంతంగా ముగిసేలా వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ.. శోభా యాత్రలో ఇబ్బందులు తలెత్తకుండా రోడ్ల మరమ్మతు, లైటింగ్, వసతులు ఏర్పాటు- చేస్తున్నామని తెలిపారు. మంగళ్‌హాట్ నుంచి పురానాపూల్, జుమ్మేరాత్ బజార్, సిద్ది అంబర్ బజార్, అఫ్జల్‌గంజ్, గౌలిగూడ, కోఠి, ఆంధ్రాబ్యాంక్ చౌరస్తా మీదుగా హనుమాన్ వ్యాయామశాల వరకు ఓపెన్ టాప్ జీప్‌లో ప్రయాణిస్తూ రూట్‌ను పరిశీలించారు. ఈసమన్వయ సమావేశంలో అడిషనల్ సీపీ విక్రం సింగ్ మాన్, జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయల్ డేవిస్, డీసీపీలు, భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి సభ్యులు, ఆర్ అండ్ బీ, విద్యుత్, అగ్నిమాపక శాఖ, ఆర్టీసీ, జలమండలి, ఆర్‌టీఏ, వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

# పాలనను నిలదీస్తే జైలుకు పంపుతారా..?

ఇందిరమ్మ రాజ్యం? అని హరీశ్‌రావు నిలదీశారు. అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. మీ బెదిరింపులకు భయపడేది లేదని మరోసారి స్పష్టం చేస్తున్నాం. రైతులకు, మహిళలకు, విద్యార్థులకు, వృద్ధులకు, దివ్యాంగులకు.. ఇలా అన్ని వర్గాల ప్రజలకు మీరు ఇచ్చిన హామీలను అమలు చేయించేదాకా బిఆర్‌ఎస్ పార్టీ వదిలిపెట్టదు. ఎక్కడికక్కడ మిమ్మల్ని నిలదీస్తాం. ప్రజాక్షేత్రంలో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటాం అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. ఇప్పటికైనా కక్షసాధింపు పనులు మానుకుని పాలనపై దృష్టిపెట్టాలని హితవుపలికారు.సిద్దిపేట సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజాసంక్షేమం కంటే.. రియల్‌ఎస్టేట్‌రంగంపైనే అవగాహన ఉందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవాచేశారు. హెచ్‌సీయూ భూములను లాక్కోవాలని చూస్తున్న సీఎం రేవంత్ రెడ్డిని మూగజీవాలు కూడా క్షమించవు అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ ముఖ్య నాయకులతో హరీశ్‌రావు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. సిద్దిపేటకు 25 ఏళ్ల గులాబీ జెండా కీర్తి ఉంది.. పార్టీ పెట్టి లక్ష్యం సాధించి.. ఆ లక్ష్యంతో అద్భుతమైన అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శంగా నిలిపిన పార్టీ బీఆర్‌ఎస్ పార్టీ.. బీఆర్‌ఎస్ జెండా అని హరీశ్‌రావు పేర్కొన్నారు. నాడు 2001లో సిద్దిపేట కొనాయపల్లి వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదం.. సిద్దిపేట ప్రజల ఆశీస్సులు తీసుకోని కేసీఆర్ గులాబీ జెండా ఎగరేశారని గుర్తు చేశారు. సిద్దిపేట వాళ్ళు లేని బహిరంగ సభ లేదు.. ఎక్కడ సభ అయినా.. ఎక్కడ ఎన్నికలు అయిన ఆదిలాబాద్ నుండి అలంపూర్ వరకు సిద్దిపేట నాయకులు పని చేశారని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్‌రెడ్డి హైడ్రా పేరుతొ పేద ప్రజల జీవితాలు నాశనం చేసిండని ఆగ్రహం వ్యక్తంచేశారు. భూముల అమ్మకాల పేరుతో మూగ జీవాల గోస పోసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు మూగ జీవాలు కూడా రేవంత్ రెడ్డిని క్షమించవు అన్నారు. రుణమాఫీ చేస్తా అని సగం రుణమాఫీ చేసి చేతులు ఎత్తేసిండన్నారు. ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలని పిలుపునిచ్చారు. సిద్దిపేట నియోజకవర్గం నుండి 20 వేలకు పైన జన సమీకరణ ఉండాలని, పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. సిద్దిపేట కీర్తిని మరోసారి చాటి చెప్పాలన్నారు. విద్యార్థి యువత ఆధ్వర్యంలో వెయ్యి మందితో పాదయాత్ర, 100 ట్రాక్టర్‌లతో ర్యాలీ నిర్వహించాలన్నారు. 27న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల సందర్భంగా ప్రతి పల్లెలో, పట్టణంలో గులాబీ జెండా ఎగరేయాలి అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.పాలనను నిలదీస్తే జైలుకు పంపుతారా..?

**సోషల్‌మీడియాపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు : హరీశ్‌రావు**

సీఎం రేవంత్ పాలనను నిలదీసే వారిపై అక్రమ కేసులు పెడుతూ జైలుకు పంపిస్తున్నారని.. ముఖ్యంగా బీఆర్‌ఎస్ సోషల్‌మీడియాపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు మండిపడ్డారు. ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. హెచ్‌సీయూ విషయంలో ప్రభుత్వాన్ని నిలదీసినందుకు విద్యార్థులు, బీఆర్‌ఎస్ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్‌పై అక్రమ కేసులు బనాయించడం సరికాదన్నారు నేడు నల్లగొండ జిల్లా, మర్తినేని గూడెం మాజీ సర్పంచ్ బండమీది రామును అక్రమంగా పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. ఇలా ఎంతమందిపై కేసులు పెట్టుకుంటూ వెళ్తారు రేవంత్ రెడ్డి.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా? సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కేసులు పెడతారా? ఇదెక్కడి ప్రజాస్వామ్యం? ఇదేం ఇందిరమ్మ రాజ్యం? అని హరీశ్‌రావు నిలదీశారు. అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. మీ బెదిరింపులకు భయపడేది లేదని మరోసారి స్పష్టం చేస్తున్నాం. రైతులకు, మహిళలకు, విద్యార్థులకు, వృద్ధులకు, దివ్యాంగులకు.. ఇలా అన్ని వర్గాల ప్రజలకు మీరు ఇచ్చిన హామీలను అమలు చేయించేదాకా బిఆర్‌ఎస్ పార్టీ వదిలిపెట్టదు. ఎక్కడికక్కడ మిమ్మల్ని నిలదీస్తాం. ప్రజాక్షేత్రంలో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటాం అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. ఇప్పటికైనా కక్షసాధింపు పనులు మానుకుని పాలనపై దృష్టిపెట్టాలని హితవుపలికారు.

**ప్రజా సంక్షేమం కన్నా.. రియల్‌ఎస్టేట్‌రంగంపైనే సీఎం దృష్టి**

సీఎం రేవంత్‌రెడ్డిని మూగజీవాలు కూడా క్షమించవు :హరీశ్‌రావు
సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజాసంక్షేమం కంటే.. రియల్‌ఎస్టేట్‌రంగంపైనే అవగాహన ఉందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవాచేశారు. హెచ్‌సీయూ భూములను లాక్కోవాలని చూస్తున్న సీఎం రేవంత్ రెడ్డిని మూగజీవాలు కూడా క్షమించవు అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ ముఖ్య నాయకులతో హరీశ్‌రావు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. సిద్దిపేటకు 25 ఏళ్ల గులాబీ జెండా కీర్తి ఉంది.. పార్టీ పెట్టి లక్ష్యం సాధించి.. ఆ లక్ష్యంతో అద్భుతమైన అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శంగా నిలిపిన పార్టీ బీఆర్‌ఎస్ పార్టీ.. బీఆర్‌ఎస్ జెండా అని హరీశ్‌రావు పేర్కొన్నారు. నాడు 2001లో సిద్దిపేట కొనాయపల్లి వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదం..సిద్దిపేట ప్రజల ఆశీస్సులు తీసుకోని కేసీఆర్ గులాబీ జెండా ఎగరేశారని గుర్తు చేశారు. సిద్దిపేట వాళ్ళు లేని బహిరంగ సభ లేదు.. ఎక్కడ సభ అయినా.. ఎక్కడ ఎన్నికలు అయిన ఆదిలాబాద్ నుండి అలంపూర్ వరకు సిద్దిపేట నాయకులు పని చేశారని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్‌రెడ్డి హైడ్రా పేరుతొ పేద ప్రజల జీవితాలు నాశనం చేసిండని ఆగ్రహం వ్యక్తంచేశారు. భూముల అమ్మకాల పేరుతో మూగ జీవాల గోస పోసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు మూగ జీవాలు కూడా రేవంత్ రెడ్డిని క్షమించవు అన్నారు. రుణమాఫీ చేస్తా అని సగం రుణమాఫీ చేసి చేతులు ఎత్తేసిండన్నారు. ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలని పిలుపునిచ్చారు. సిద్దిపేట నియోజకవర్గం నుండి 20 వేలకు పైన జన సమీకరణ ఉండాలని, పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. సిద్దిపేట కీర్తిని మరోసారి చాటి చెప్పాలన్నారు. విద్యార్థి యువత ఆధ్వర్యంలో వెయ్యి మందితో పాదయాత్ర, 100 ట్రాక్టర్‌లతో ర్యాలీ నిర్వహించాలన్నారు. 27న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల సందర్భంగా ప్రతి పల్లెలో, పట్టణంలో గులాబీ జెండా ఎగరేయాలి అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో కేసీఆర్ భేటీ

బీఆర్‌ఎస్ నేతలకు అధినేత కేసీఆర్ తెలిపినట్టు సమాచారం. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వ్యవహారంపై కూడా బీఆర్‌ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించినట్టు తెలుస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు ఆదేశాలను బీఆర్‌ఎస్ నేతలు అధినేత కేసీఆర్‌కు దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. ఎమ్మెల్యేల అనర్హత అంశంపై కూడా బీఆర్‌ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించినట్టు తెలుస్తోంది.

# జింకలపై కుక్కల దాడి ఎంతో కలిచివేసింది

మొరుగుతూ.. దానిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాయి. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన జింకను హెచ్‌సీయూ విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది.. వెటర్నరీ ఆస్పత్రికి తరలించారు. జింకకు తీవ్ర రక్తస్రావం జరిగింది.
దీంతో అది చనిపోయింది. ఇక చాలా జింకలు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఆ జింకలను జనాలు చేరదీసి.. వాటికి నీళ్లను అందిస్తున్నారు. మూడు రోజుల్లో 100 ఎకరాల్లో పచ్చని చెట్లను నరికివేయడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై జనాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణానికి ముప్పు కలిగించే విధంగా రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తుతున్నారు.

# వక్ఫ్ బిల్లుపై సుప్రీంను ఆశ్రయిస్తాం

**న్యూఢిల్లీ,ఏప్రిల్4:** కేంద్రం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును ముందునుంచీ కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది. ఇది రాజ్యాంగంపై దాడిగా అభివర్ణించింది. ఈ క్రమంలో పార్లమెంటులో బిల్లుకు ఆమోదం లభించిన క్రమంలో తాజాగా దీనిపై కాంగ్రెస్ పార్టీ కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ బిల్లును తాము సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామని ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. ఇండియా కూటమి అతిత్వరలో వక్ఫ్ సవరణ బిల్లును సుప్రీం కోర్టులో సవాల్ చేయనుంది. భారత రాజ్యాంగంలోని సూత్రాలు, నిబంధనలపై దాడి చేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని మేం ప్రతిఘటిస్తూనే ఉంటామని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా సీఏఏ, ఆర్టీఐ, ఎన్నికల నియమాలపై గతంలో అత్యున్నత న్యాయస్థానంలో సవాల్ చేసిన విషయాన్ని రమేశ్ గుర్తుచేశారు. ప్రస్తుతం అవి విచారణలో ఉన్నాయని తెలిపారు. ఈ బిల్లును అటు సోనియా, రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది మైనార్టీలకు ముఖ్యంగా ముస్లింలకు వ్యతిరేకమైనది వాదించారు. వక్ఫ్ సవరణ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడీవేడిగా సాగింది. అనంతరం ఓటింగ్ ప్రక్రియ నిర్వహించగా బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి. గురువారం ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టగా.. అర్ధరాత్రి దాటే వరకూ దీనిపై విస్తృత చర్చ జరిగింది. అనంతరం జరిగిన ఓటింగ్‌లో ఈ బిల్లుకు అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది సభ్యులు ఓటేశారు. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి. ఇక, రాష్ట్రపతి సంతకం కోసం ఈ బిల్లులను ప్రభుత్వం పంపించనుంది. అక్కడ ఆమోదం పొందిన తర్వాత చట్టంగా మారనుంది.

# మైనింగ్ ఆదాయం పెంచేలా చర్యలు

**ఒంగోలు,ఏప్రిల్ 4(ఆర్‌ఎన్‌ఎ):** ఏపీలో మైనింగ్ రంగంలో ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మైనింగ్‌లో సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు. నూతన పాలసీతో మైనింగ్ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ప్రకాశం జిల్లా గొల్లాపల్లిలో బిల్డింగ్ మెటీ-రియల్ సెజ్‌లో రవీంద్ర పర్యటించారు. గ్రానైట్ కటింగ్, క్వార్ట్జ్ నుంచి భవన సామగ్రి తయారీ యూనిట్లను పరిశీలించారు. ప్రకాశం జిల్లాలో 1,500కి పైగా మైనింగ్ సంస్థలు ఉన్నట్లు- ఆయన తెలిపారు. ఒంగోలు సెజ్‌లో వందకుపైగా ఎ÷-లాంట్లు- వస్తున్నాయన్నారు. ప్రాసెసింగ్ రంగంలో విస్తారమైన ఉద్యోగ అవకాశాలున్నాయని చెప్పారు. వివిధ ఖనిజాల ఎగుమతితో ఆదాయం పెంచుకునేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లు- తెలిపారు.

# సన్నబియ్యం పథకానికి అనూహ్య స్పందన:ఉత్తమ్

**హైదరాబాద్,ఏప్రిల్ 4(ఆర్‌ఎన్‌ఎ):** సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మక నిర్ణయమని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. పేదలను ఆదుకునేలా దీనిని ప్రవేశ పెట్టామని అన్నారు. ఏరాష్ట్రం కూడా ఇలాంటి నినర్ణయం తీసుకోలేదన్నారు. ఈ పథకానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందన్నారు. దాదాపు 80 శాతం మంది పేదలు లబ్ధి పొందనున్నట్లు- తెలిపారు. కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో శుక్రవారం మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సన్నబియ్యం పంపిణీపై సమీక్షించారు.
లబ్ధిదారుల ఇళ్లల్లో ప్రజాప్రతినిధులు భోజనం చేయాలన్నారు. శ్రీరామనవమి రోజున భద్రాచలంలో ఓ లబ్ధిదారుడి ఇంట్లో సీఎం భోజనం చేయనున్నట్లు- తెలిపారు. పంపిణీలో అవకతవకలకు ఆస్కారం ఉండొద్దని, తేడా జరిగితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులంతా రేషన్ దుకాణాలను సందర్శించాలని కోరారు.

# పకడ్బందీగా ఇంటర్మీడియట్ మూల్యాంకనం

**హైదరాబాద్, ఏప్రిల4(ఆర్‌ఎన్‌ఎ):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ జవాబుపత్రాల మూల్యాంకనం జరుగుతున్న సంగతి తెలిసిందే. మొత్తం 19 సెంటర్లల్లో ఏప్రిల్ 10వ తేదీ వరకు మూల్యాంకన ప్రక్రియ కొనసాగనుంది. అయితే ఎంతో పకడ్బందీగా ఈ సారి ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహిస్తున్న ఇంటర్ బోర్డు మూల్యాంకనం విషయంలోనూ తగు చర్యలు తీసుకుంటుంది. మూల్యాంకనం విషయంలో ఇంటర్‌బోర్డు ముందస్తు పునఃపరిశీలన చేయనుంది. సాధారణంగా ఫలితాలు వచ్చిన తర్వాత మార్కులు రాలేదని, అధ్యాపకులు చేసిన తప్పిదం వల్లే తాము ఫెయిల్ అయ్యామని విద్యార్థులు ఆరోపిస్తుంటారు. ఈ నేపథ్యంలో 35 మార్కులు రాని విద్యార్థులకు సంబంధించి జవాబుపత్రాలను చీఫ్ ఎగ్జామినర్, సబ్జెక్టు నిపుణులతో ర్యాండమ్‌గా పునఃపరిశీలిస్తున్నట్లు బోర్డు వర్గాలు తాజాగా తెలిపాయి. దీంతో విద్యార్థులకు మార్కుల విషయంలో ఎలాంటి అన్యాయం జరగకుండా ఉంటుందని చెబుతున్నారు. ఈ మేరకు ఏప్రిల్ 10వ తేదీ నాటికి జవాబుపత్రాల మూల్యాంకనం పూర్తికానుండగా.. ఎప్పటికప్పుడు విద్యార్థుల జవాబు పత్రాలను అధికారులు పునఃపరిశీలిస్తున్నారు. ఇక ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షల ఫలితాలను ఏప్రిల్ చివరి వారంలోగా వెల్లడించేందుకు ఇంటర్ బోర్డు ఏర్పాట్లు చేస్తుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘిక, గిరిజన, బీసీ సంక్షేమ గురుకులాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఐదో తరగతిలో ప్రవేశాలకు నిర్వహించిన ఎంట్రన్స్ టెస్ట్ ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి. ఐదో తరగతి రెగ్యులర్ ప్రవేశాలతో పాటు 6, 7, 8, 9 తరగతుల్లో బ్యాక్‌లాగ్ సీట్ల ఫలితాలు కూడా అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు.

# కంచ గచ్చిబౌలి భూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు

, పర్యావరణ వేత్తలతో మంత్రుల కమిటీ సమావేశం కానుంది. ఈ నెల 16 వరకు నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో నివేదిక తయారీపై సీఎస్ ఫోకస్ పెట్టారు. కంచ గచ్చిబౌలిలో ఎకో పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వ ఆలోచన చేస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంకు చెక్ పెట్టడంపై సర్కార్ దృష్టి సారించింది. ఈ క్రమంలోమ శు క్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతి కుమారి, అటవీ,రెవెన్యూ, హెచ్‌ఎండిఏ సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా కంచ గచ్చిబౌలి భూముల వివాదం భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరుపుతున్నారు.
శనివారం నుంచి మంత్రుల కమిటీ జేఏసీలతో సంప్రదింపులు జరుపనుంది. ఈనెల 16 లోపు పూర్తి నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీం కోర్టు కోరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నివేదిక కోసం సీఎస్ కసరత్తు మొదలుపెట్టారు. కాగా కంచ గచ్చిబౌలి భూముల విషయంలో తమ ఆదేశాలు అమలు చేయకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యులవుతారని, జైలుకు వెళతారని సుప్రీం కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. అక్కడే చెరువు సమీపంలో తాత్కాలికంగా నిర్మించే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని, దానినే కోరుకుంటే తాము చేసేదేమీ ఉండదని, ఎవరూ సహాయం చేయలేరని హెచ్చరించింది. ఇది తీవ్రమైన అంశమని, చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించింది. ప్రజా ప్రతినిధుల అనర్హత పిటిషన్లను విచారించడానికి సంసిద్ధమవుతున్న జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జి మాసిహ్ ధర్మాసనం దృష్టికి కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని అమికస్ క్యూరీ, న్యాయవాది పరమేశ్వర్ గురువారం ఉదయం తీసుకెళ్లారు. దీనిని సుమోటోగా తీసుకుని అత్యవసరంగా విచారించాలని ప్రత్యేకంగా అభ్యర్థించారు. దానిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. వివాదాస్పద స్థలానికి స్వయంగా వెళ్లి.. పరిశీలించి.. మధ్యాహ్నం మూడున్నర గంటల్లోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్)ను ఆదేశించింది. అయితే, కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దాంతో, హైకోర్టు విచారణపై తాము ఎలాంటి స్టే ఇవ్వడం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం.. నివేదిక వచ్చిన తర్వాత దాని గురించి ఆలోచిద్దామంటూ బదులిచ్చింది. గడువులోపు నివేదిక అందడంతో గురువారం మధ్యాహ్నం విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ వాదనలు వినిపించారు. "కంచ గచ్చిబౌలిలో పనులు జరుగుతున్న ప్రాంతం అటవీ శాఖ పరిధిలో లేదు. 30 ఏళ్లుగా ఆ భూమి వివాదంలోనే ఉంది. పిటిషనర్లు గూగుల్ చిత్రాల ఆధారంగా ఆరోపణలు చేస్తున్నారు. అది పారిశ్రామిక ప్రాంతం" అని నివేదించారు. ఆయన వాదనలతో విభేదించిన ధర్మాసనం.. అది అటవీ ప్రాంతమా? కాదా? అన్నది కాదని, అక్కడ చెట్ల నరికివేతకు అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నించింది. "హైకోర్టు రిజిస్ట్రార్ నివేదికలో తీవ్ర ఆందోళన కలిగించే విషయాలున్నాయి. భారీ ఎత్తున చెట్ల నరికివేత జరిగినట్టు, భారీ యంత్రాలను ఉపయోగించినట్టు తెలుస్తోంది. ఆ విధ్వంస కాండతో అక్కడి నెమళ్లు, జింకలు వేరే ప్రాంతానికి పారిపోయినట్టు చూపించే చిత్రాలను రిజిస్ట్రార్ తన నివేదికలో పొందుపరిచారు. అక్కడ ఒక చెరువు కూడా ఉన్నట్టుంది. రిజిస్ట్రార్ నివేదిక, చిత్రాల ప్రాథమిక పరిశీలన తర్వాత అక్కడ అడవి జంతువులు నివసించేందుకు అనువుగా ఉన్నట్టు అర్థమవుతోంది. అయినా.. అటవీ భూములను గుర్తించడానికి చట్టబద్ధమైన కమిటీని ఏర్పాటు చేయని పక్షంలో ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు బాధ్యత వహించాల్సి ఉంటుందని న్యాయస్థానం మార్చి 4వ తేదీనే తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అందుకనుగుణంగా తెలంగాణలోనూ అటవీ భూమి కోసం మార్చి 15న కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. అక్కడింకా అటవీ భూములను గుర్తించే చట్టబద్ధమైన కసరత్తు ప్రారంభం కాకుండానే చెట్లను నరికివేయడంలో ఆంతర్యమేమిటి?" అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ఆందోళన వ్యక్తం చేశారు. రెండు, మూడు రోజుల్లోనే వందెకరాల్లో చెట్ల నరికివేత ఎంతో తీవ్రమైన అంశమని వ్యాఖ్యానించారు. ఎవరు ఎంతటి స్థాయిలో ఉన్నా.. చట్టానికి అతీతులు కాదని వ్యాఖ్యానించారు. సుమోటోగా కేసు నమోదు చేయాలని ఆదేశించింది. ఆ మేరకు పిటిషన్ తయారు చేయాలని అమికస్ క్యూరీకి నిర్దేశించింది. మహారాష్ట్రలో చెట్ల నరికివేతపై దాఖలైన పిటిషన్‌పై ఇప్పటికీ విచారణ జరుగుతోందని స్పష్టం చేశారు.

## పేదోడికి సన్న బియ్యం ఒక వరం

**-గ్రామ శాఖ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి**

**-రేషన్ కార్డు వారందరూ సద్వినియోగం చేసుకోవాలి**

**-చింతపట్ల గ్రామంలో సన్న బియ్యం ప్రారంభం**



**యాచారం సూర్య న్యూస్ ( ఏప్రిల్ 04):.** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదోడి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని శ్రీకారం చుట్టారు. శుక్రవారం మండల పరిధిలో చింతపట్ల గ్రామంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పెండ్యాల యాదగిరి ఆధ్వర్యంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ లిక్కి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి షాహీన్ ఇబ్రహీం, లిక్కి సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ షాప్ కార్యాలయంలో సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డ్ ఉన్న వారందరికీ సన్న బియ్యం అందించాలని రేషన్ డీలర్ ను కోరారు. పేదోడికి పట్టడం పెట్టాలని గొప్ప ఆలోచన తో సన్నబియ్యం పథకాన్ని కాంగ్రెస్ ముఖ్యమంత్రి రూపొందించడం ఎంతో అదృష్టంగా భావించాలని వారు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేణు, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, మచ్చ జంగయ్య, లింగంపల్లి రమేష్, బండి బుచ్చయ్య, నరేష్, బుచ్చిరెడ్డి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాస్ చారి జన్మదిన వేడుకలు



**యాచారం సూర్య న్యూస్ ( ఏప్రిల్ 04):.** మండల పరిధిలో మొండి గౌరెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గౌరోజ్ శ్రీనివాస్ చారి నివాసం లో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. శుక్రవారం ఈ సందర్భంగా.. 1998- 99 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి స్నేహితులు, బిఆర్ఎస్ పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి, శాలువాతో సన్మానించారు. భవిష్యత్తులో మొండి గౌరెల్లి గ్రామానికి సర్పంచిగా బాధ్యతలు నిర్వహించాలని వారు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గొడుఖండ్ల ప్రవీణ్, మాజీ వార్డ్ మెంబర్ ఎట్టి రాజు, బోరిగా మహేందర్, కట్టెల మహేందర్, స్నేహితులు పెండ్యాల శ్రీనివాస్, మారగోని సుధాకర్, పొగాక్ రమేష్, జీకే వెంకటేష్, కొండ్రు శివ, బల్గురి నరసింహ, నేర్లకంటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ దేరంగుల జంగయ్య ఘనంగా జన్మదిన వేడుకలు



**యాచారం సూర్య న్యూస్ ( ఏప్రిల్ 04):.** మండల పరిధిలో మల్కిజ్ గూడ గ్రామానికి చెందిన, హైదరాబాదులో మీర్పేట్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సొసైటీ కోఆపరేటివ్ రాచకొండ, దేరంగుల జంగయ్య జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి, శాలువాతో సన్మానించి ఘనంగా నిర్వహించారు. ఆయన స్నేహితులు , శ్రేయోభిలాషులు జన్మదిన వేడుకల సందర్భంగా.. పేద కుటుంబంలో జన్మించి, చిన్ననాటి నుండి కష్టపడి కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ వరకు విధులు నిర్వహిస్తున్నారు. భవిష్యత్తులో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించాలని వారు ఆశీర్వదించారు. ఆయన బంధువులకు, మిత్రులకు, ఎవరికైనా ఆపద వచ్చిందంటే తన సంపాదనలో సగం ప్రజా జీవితానికి అంకితమవుతారు. అటువంటి పోలీసులు తక్కువ ఉంటారు. ఆయనలో ప్రేమ అభిమానం మంచి మనసున్న పోలీస్ విధులు నిర్వహిస్తున్నందుకు ఆ ఊరి గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తారు. ఈ కార్యక్రమంలో టీచర్ శేఖర్, బోడ మధు, గడల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం



**చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 4** ప్రతి పేదవాడికి సన్న బియ్యం చేరాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశాల మేరకు నసర్లపల్లి సీనియర్ నాయకులు,గ్రామ పెద్దలు గ్రామంలోని పేదలకు శుక్రవారం ప్రభుత్వ చౌక ధరల దుకాణం నెంబర్. 2356027 లోసన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో దాసరి రాజు యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ పల్లా శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చెట్టుపల్లి కిష్టమ్మ రాములు, మాజీ ఉప సర్పంచ్ నల్ల కాశయ్య, తిరుగుల్ల శ్రీనయ్య, మాజీ వార్డు మెంబర్ లు గువ్వల శ్రీనివాస్ రెడ్డి,బొడ్డుపల్లి జంగయ్య,గ్రామ పోలీస్ అధికారి ముత్తు లింగం, రేషన్ డీలర్ మండల అధ్యక్షులు పంబలి వెంకటయ్య,సీనియర్ లీడర్లు పున్ రెడ్డి నర్సింహా రెడ్డి, గుండ్లపల్లి వెంకటేష్,కాటెమోని శ్రీశైలం,నల్ల వెంకటయ్య, మేకల వెంకటయ్య, తోడేటి రవి, బొడ్డుపల్లి పరమేష్,బిక్కని రానెమ్మ,తిరుగుల్ల సత్తయ్య, వడ్లకొండ నర్సింహ్మా, రామచంద్రం, నల్ల దేవయ్య, ఎల్లేంకి ఆంజనేయులు గ్రామ ప్రజలు, కార్డు దారులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ పథకం

# దేశానికే ఆదర్శం

**ఇకనుంచి పేదవాడి కంచంలోకి సన్న బియ్యం బువ్వ.**



**చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 4** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించి, లబ్ధిదారులకు స్వయంగా అందజేసి, మండల ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడారు.

గత పాలకుల పదేండ్లు లక్షల కోట్లు అప్పులు చేసి ఇష్టారాజ్యంగా రాష్ట్రాన్ని దోపిడీ చేసుకొని ఎవరికి ఎలాంటి బిల్లులు చెల్లించకుండా పెండిగ్ లో పెట్టి పోతే..పదేండ్లలో జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని గాడిలో పెడ్తూ రాష్ట్రాని ప్రగతి పథంలో నడిపిస్తూ సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రజల జీవితాల్లో మార్పు రావాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రణాళికలతో 2025 %-% 26 బడ్జెట్ రూపొందించి ప్రజా పాలన సాగిస్తున్నామని అన్నారు.గ్రామంలోని ఆడబిడ్డల భద్రత, శ్రేయస్సు కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన కల్పించారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఆత్మీయ భరోసా పథకం ద్వారా వారికి ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలియజేశారు. అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియను వేగవంతం చేస్తామని అన్నారు. రేషన్ కార్డుల ద్వారా వారికి నిత్యావసర వస్తువుల సరఫరా చేయడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపర్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఇండ్లకు అర్హత పొందిన పేద కుటుంబాలకు గృహాల కల్పనలో ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ఇంటి పథకాలను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.

కళ్యాణాలక్ష్మి షాది ముబారక్ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మా ప్రభుత్వం సంక్షేమ పరిపాలనకు నిదర్శనమని, పేద కుటుంబాల్లో అమ్మాయిల పెళ్లిళ్లు తల్లిదండ్రులకు భారం కాకూడదని ఈ పథకాల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడంతో పాటు, ప్రతి అమ్మాయి జీవితాలలో వెలుగులు నింపేలా చేయడం మా లక్ష్యం అన్నారు. ఈకార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, మాస భాస్కర్ మాజీ సర్పంచులు ముచ్చర్ల యాదగిరి,అంగిరేకుల గోవర్ధన్, గుండ్లపల్లినర్సిరెడ్డి, దొంత వెంకట నరసింహారెడ్డి, కాయితి జితేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ యాదవ్, కోశాధికారి గుండెమోని కొండల్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు కాసరపు శ్రీను, ఎలిమినేటి నర్సింహ్మా, గ్రామ శాఖ అధ్యక్షులు గోవింద్ రవి,దాసరి రాజు, మార్కెట్ డైరెక్టర్ హన్మ నాయక్, ,సుధాకర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు జహంగీర్, రియాజ్ పాషా, తహసీల్దార్ రమాకాంత్ శర్మ, ఎంపిడిఓ సుజాత, మండల వ్యవసాయ అధికారి శ్రావణ కుమారి, డిప్యూటీ తాహాసిల్దార్ ఎండి అసద్, మండల అధికారులు, పలు శాఖల అధికారులు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, మండలంలోని వివిధ గ్రామాల రేషన్ డీలర్లు ఎండి సలీం, పంబలి వెంకటయ్య, వివిధ గ్రామ పంచాయతీల డీలర్లు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గురు నానక్ విశ్వవిద్యాలయం క్యాంపస్ ప్రాంగణంలో క్రీడా మహోత్సవం (ఖేల్ మహోత్సవ్ 2025 )







**ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 4** గురు నానక్ సంస్థలు, గురు నానక్ విశ్వవిద్యాలయం క్యాంపస్ లో నేడు క్రీడా మహోత్సవం (కేల్ మహోత్సవ్) ఘనంగా జరిగింది. ఈ వేడుకలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, క్రీడల పట్ల తమ ఆసక్తిని, టీమ స్పిరిట్ మరియు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారు. క్రీడా మహోత్సవం ప్రారంభానికి గురు నానక్ విద్య సంస్థల వైస్ చైర్మన్, గురు నానక్ యూనివర్సిటీ ఛాన్సలర్ సర్దార్ గగన్ దీప్ సింగ్ కోహ్లీ విచ్చేసి క్రీడలను ప్రారంభిస్తూ "క్రీడలు కేవలం పోటీల కోసం కాదు అని అవి వ్యక్తిత్వ వికాసానికి, శారీరక ఆరోగ్యానికి, మరియు మానసిక బలానికి మూలస్తంభాలు అని చెపుతూ, క్రీడల ద్వారా ధైర్యం, క్రమశిక్షణ, మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని తెలుపుతూ ఈ క్రీడా మహోత్సవం ప్రతి విద్యార్థికి,అధ్యాపకుల మధ్య గురు శిష్య సంబంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలియ చేసారు. క్రీడా ప్రారంభ వేడుకల్లో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్, గురు నానక్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎచ్ ఎస్ సైని పాల్గొని క్రీడలు మన ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, విజయానికి పునాది అని ఈ మహోత్సవం మనకు గుర్తుచేస్తుందని, గెలిచినప్పుడు గర్వం పడడం, ఓడినప్పుడు పాఠాలు నేర్చుకోవడం తద్వారా క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించడం మన జీవితాల్లో క్రమశిక్షణ మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని చెపుతూ క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు మరియు సిబ్బందికి శుభాకాంక్షలు తెలియ చేసారు. కార్యక్రమంలో విద్య సంస్థల డైరెక్టర్ డాక్టర్ ఎస్ శ్రీనాథ రెడ్డి, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పి పార్థసారధి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె వెంకట రావు, యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ సంజీవ్ శ్రీవాస్తవ, రిజిస్ట్రార్ డాక్టర్ విశాల్ వాలియా, డాక్టర్ రంగనాయకులు, డాక్టర్ రిషి సయాల్, ఇతర విభాగ అధిపతులు పాల్గొని క్రీడల ప్రాముఖ్యతపై తమ విలువైన సందేశాన్ని ఇస్తూ క్రీడా మహోత్సవం ఒక వేడుక మాత్రమే కాదు, అది మనం కలసి ఆడే, కలసి గెలిచే మరియు కలిసి నేర్చుకునే వేదిక అని ఇందులో టీమ్ వర్క్, కృషి, సమానత్వపు విలువలను అందరికీ నేర్పించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని ఈ వేడుక మనందరికీ స్ఫూర్తి కావాలని తమ ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.నిర్వాహకులు వివిధ విభాగాల్లో క్రీడలు నిర్వహించి విజేతలకు బహుమతులు,పథకాలు, ట్రోఫీలు అందచేశారు. కార్యక్రమ ముఖ్య నిర్వాహకులు డాక్టర్ హరీష్ కుంద్రా తన ముగింపు సందేశంలో మాట్లాడుతూ ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అథుడులుగా విచ్చేసిన ఛాన్సలర్ మరియు వైస్ ఛాన్సలర్ లకు ధన్యవాదాలు తెలుపుతూ పాల్గొన్న విద్యార్థులు మరియు సిబ్బందిని అభినందిస్తూ కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు ధన్యవాదాలు తెలియచేసారు.

# ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ

**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 4** పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో సన్న బియ్యం పంపిణీ పైవీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్నిప్పటికే అన్ని మండల, గ్రామ కేంద్రాల్లో నిర్వహించడం జరిగిందన్నారు.స్థానిక మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో చర్చించి కార్యాచరణ ప్రణాళికమరింత ముందుకు తీసుకుపోవడానికి ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్లనుఆదేశించారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలోనిర్వహించాలని, అందుకు తగిన విధంగా స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొనివిస్తృత ప్రచారం కల్పించాలన్నారు. బియ్యం నాణ్యత, పరిమాణానికి సంబంధించిఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని, బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు,పొరపాట్లు జరగకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు. ఇప్పటికేరంగారెడ్డి జిల్లాలో 57



శాతానికి పైగా సన్నబియ్యం చౌక ధరల (రేషన్ షాప్)దుకాణాలకు వచ్చాయని, మిగిలిన స్టాక్‌ను రాబోయే రెండు రోజుల్లో పంపిణీచేయాలని మంత్రి అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్సంబంధిత అధికారులతో మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీలో ఎలాంటిఅవకతవకలు జరుగకుండా ప్రత్యేకంగా శ్రద్ధ వహించి పంపిణీ చేయాలనిఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లాపౌర సరఫరాల అధికారులు శ్రీనివాస్, గోపీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించాం.ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్

**కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ ఏప్రిల్ 4**దేవరకొండ నియోజక వర్గంలోని కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మరియు పిఏ పల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ దుకాణాల వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అధికారులతో కలిసి ప్రారంభించి, లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు శ్రీకారం చుట్టారు అని అన్నారు.ఉగాది, రంజాన్ పండుగల శుభసందర్భంగా పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి గారు ప్రారంభించారు.రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందజేస్తాం. అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుంది. ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అని అన్నారు. ఏ ప్రభుత్వాలున్నా ఈ సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరు. ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం. పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించాం. పేదలు దొడ్డు బియ్యం తినలేరు. పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు, దళారులు సైక్లింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించాం.దేశంలోనే అత్యధికంగా వడ్లను పండించిన రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలిచింది. ఈసారి యాసంగిలో కూడా అత్యధికంగా దిగుబడి వచ్చే పరిస్థితి ఉంది. రైతుల శ్రమ ఎక్కడికీ పోదు. ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల మేరకు రుణమాఫీ చేశాం. మొదట్లోనే 7,625 కోట్ల మేరకు రైతు భరోసా చెల్లించాం. రైతు భరోసా 10 వేల నుంచి 12 వేలకు పెంచాం.రైతులు పండించిన ప్రతి చివరి గింజా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. సన్నవడ్లు పండిస్తే 500 బోనస్ ఇస్తామని రైతులను ప్రోత్సహిస్తున్నాం. రాష్ట్రంలోనే ఉమ్మడి నల్గొండ జిల్లాలో అత్యధికంగా సన్నబియ్యం పండిస్తున్నారు. సన్నవడ్లకు బోనస్, అత్యధికంగా రైతు రుణమాఫీ మన నల్గొండ జిల్లాలోనే జరిగింది.భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం. పోరాటాలను నిర్మించిన వీరుల గడ్డ నల్గొండ,దేవరకొండ ప్రాంతం చైతన్యానికి, పోరాటాలకు మారుపేరు. మీ సహకారంతో పదేళ్లలో తెలంగాణను అద్భుతమైన రాష్ట్రంగా, దేశానికి నంబర్ 1 గా ఉండే విధంగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకున్నాం" అని ఎమ్మెల్యే గారు వివరించారు.అనంతరం కొండమల్లేపల్లి పట్టణంలో పలు కాలనిలో సీసీ రోడ్లను ప్రారంభించడం జరిగింది.అనంతరం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.






## కొత్తబావి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం






**కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ ఏప్రిల్ 4** మండల పరిధిలోని కొత్తబావి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీ ఎంపీటీసీలు పిల్లి రామస్వామి, రామావత్ రాణి రాజు నాయకులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఎమ్మెల్యే బాలునాయక్ సూచన మేరకు ఈ కార్యక్రమం చేశామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏరుకొండ రాము, పంచాయతీ కార్యదర్శి బత్తిని నరసింహులు గౌడ్, పిల్లి కృష్ణ, మామిళ్ల శేఖర్, డీలర్ పత్యా నాయక్ , రమావత్ పకీర, జబ్బు శ్రీను, వెంకటయ్య, ఇద్దయ్య ,యాదయ్య, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## 'పాములు పట్టేవాళ్లే' ఎక్కువగా పాముకాటుకి గురవుతున్నారు, ఎందుకు?



ఏడు వేలకు పైగా పాములను పట్టిన కోయంబత్తూరుకు చెందిన సంతోష్ పాము కాటుతో చనిపోయారు.పాములను పట్టడంపై పూర్తి అవగాహన లేకపోవడం, అక్కడి పరిస్థితులను అర్థం చేసుకోకపోవడమే ఇలాంటి మరణాలకు కారణమని పరిశోధకులు అంటున్నారు.కోయంబత్తూరు సమీపంలోని తొండముత్తూరులోని ఒక ఇంట్లో మార్చి 17న పాము పట్టేందుకు వెళ్లిన 39 ఏళ్ల సంతోష్‌ను నాగుపాము కాటేసింది.ఆ తర్వాత, కోయంబత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మార్చి 19 రాత్రి ఆయన మరణించారు.బీసీ న్యూస్ తెలుగు వాట్సాప్ చానల్
ఫొటో క్యాప్షన్,బీబీసీ న్యూస్ తెలుగు వాట్సాప్ చానల్‌లో చేరడానికి ఇక్కడ క్లిక్ చేయండిచికిత్స పొందుతున్న సమయంలో గుండెపోటుకి గురై సంతోష్ మరణించారని వైద్యులు తెలిపారు.తమిళనాడు అటవీ శాఖ చీఫ్ శ్రీనివాస్ రెడ్డి బీబీసీ తమిళ్‌తో మాట్లాడుతూ.. పాములను పట్టుకునే వారికి సరైన శిక్షణ, వారికి అవసరమైన పరికరాలను అందించడం వంటి శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.కడలూరు జిల్లాలోని నెల్లికుప్పం నివాసి ఉమర్ అలీ గత ఏడాది ఏప్రిల్‌లో పట్టుకున్న పాములను అడవిలో వదులుతూ కాటుకు గురయ్యారు.ఆంధ్రప్రదేశ్‌లోని తిరుమలలో స్నేక్ క్యాచర్ భాస్కర్ నాయుడు కూడా పాముకాటుకి గురై, దాదాపు చావు అంచులవరకూ వెళ్లొచ్చారు. ఈయన ఇప్పటివరకు వేల పాములను పట్టుకున్నారు.కోయంబత్తూరులో పాముకాటుతో మరణించిన సంతోష్ స్నేహితుడు, వన్యప్రాణుల సంరక్షణ కోసం పనిచేసే రాజన్ బీబీసీతో మాట్లాడుతూ, "గత 20 ఏళ్లలో సంతోష్ 7000 పాములను పట్టుకుని అటవీప్రాంతంలో వదిలారు" అని చెప్పారు.కృష్ణగిరి కేంద్రంగా పనిచేస్తున్న గ్లోబల్ స్నేక్‌బైట్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు, ప్రధాన శాస్త్రవేత్త మనోజ్ పాముకాట్లపై పరిశోధనలో డాక్టరేట్ పొందారు. ప్రస్తుతం, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసర్చ్ (ఐసీఎంఆర్)తో కలిసి ఆయన పనిచేస్తున్నారు.ఆయన మాట్లాడుతూ, ఆస్ట్రేలియాలో ప్రపంచంలోనే అత్యధిక పాముకాటు కేసులు నమోదవుతున్నప్పటికీ మరణాల సంఖ్య మాత్రం భారత్ కంటే చాలా తక్కువగా ఉందని అన్నారు.ఆస్ట్రేలియాలో పాములను పట్టుకునే పద్ధతులు, పాము విషానికి మెరుగైన విరుగుడు మందులు ఉండడం వల్లే ఇది సాధ్యమవుతోందని ఆయన చెప్పారు.సంప్రదాయంగా పాములు పట్టే తెగలకు, ఇతరులకు పాములు పట్టే విధానంలో చాలా తేడాలున్నాయని మనోజ్ అన్నారు.చెంగల్పట్టు జిల్లాలోని ఇరులర్ తెగకు చెందిన మాసి సదయాన్, వడివేల్ వంటి వారిని అక్కడి ప్రభుత్వాల ఆహ్వానం మేరకు పాములు పట్టడానికి అమెరికా, థాయిలాండ్ వంటి దేశాలకు తీసుకెళ్లారు.స్నేక్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పిలిచే రొములస్ విటాకర్, 'తాను పాములు పట్టడంలో నేర్పరి'ని అన్నారు.పాములు పట్టే ఇరులర్ సహకార సంఘం చెంగల్పట్టు జిల్లాలోని నెమ్మెళి కేంద్రంగా పనిచేస్తోంది. ఈ సంఘంలో 350 మందికి పైగా సభ్యులు ఉన్నారు.వారు పాములను పట్టుకోవడం, వాటి నుంచి విషాన్ని సేకరించిన తర్వాత పాత పెరుంగళత్తూర్, కొత్త పెరుంగళత్తూర్, సెన్నేరి, మాంబక్కం, కాయార్, వెంబెదు వంటి అటవీ ప్రాంతాల్లో తిరిగి వదిలిపెడుతుంటారు.పాములు పట్టే ఇతర వ్యక్తులు ఈ తెగల మాదిరిగా అవగాహనతో వ్యవహరించడం, అక్కడి పరిస్థితులను అర్థం చేసుకోవడం, పాముకాటు వేసినప్పుడు ఏం చేయాలి వంటి విషయాలను తెలుసుకోవడం ద్వారా మరణాలను నివారించవచ్చని హెర్పటాలజిస్ట్, ఇండియన్ సెంటర్ ఫర్ రెప్టైల్ రీసర్చ్ ఎడ్యుకేషన్ అండ్ కన్జర్వేషన్ వ్యవస్థాపకులు రామేశ్వరన్ మరియప్పన్ అంటున్నారు.పాములు పట్టుకున్నప్పుడు ఎక్కువ మంది గుమిగూడి ఫోటోలు, వీడియోలు తీయడానికి ఉత్సాహం చూపుతుంటారని, అది ఆ పాముల్లో భయానికి, కోపానికి కారణమవుతుందని, ఫలితంగా పాములు పట్టుకునేవారికి అది ప్రమాదాన్ని తెచ్చిపెడుతుందని ఆయన అన్నారు.
రామేశ్వరన్ బీబీసీతో మాట్లాడుతూ, "పాములను పట్టుకునే వారు పాములను రక్షించడానికి వచ్చామనే విషయంతో పాటు తమ ప్రాణాలు కూడా ముఖ్యమనే విషయాన్ని గుర్తుంచుకోవాలి" అన్నారు."చిన్న పామైనా, పెద్దదైనా కాటేసిన వెంటనే ఆలస్యం చేయకుండా ఆస్పత్రికి వెళ్లాలి" అన్నారాయన.
"పాములు పట్టేవారు అనడం తప్పు. వారిని పాముల సంరక్షకులు, పాములను రక్షించేవారు అని సంబోధించాలి" అని ఆయన చెప్పారు.ాములు పట్టేవారు అనే పదం.. పాముల గురించి కనీస అవగాహన లేనివారిని, పాములు పట్టుకోవడంలో కనీస అనుభవం లేనివారిని కూడా పాములు పట్టుకునేలా ప్రేరేపిస్తుందన్నారు రామేశ్వరన్.సాధారణ పింజరి రకం పాములు(రేటిల్ స్నేక్స్) మినహా ఇతర పాములు కాటువేసినప్పుడు, ఆ ప్రదేశంలో నొప్పి, వాపు, రంగుమారడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు.పాముకాటుకి గురైనప్పుడు ఎలాంటి భయానికి, ఆందోళనకు గురికాకుండా వెంటనే ఆస్పత్రికి వెళ్లాలన్నారు.ఒకవేళ ఆ వ్యక్తి భయాందోళనకు గురైతే విషం రక్తం ద్వారా వేగంగా వ్యాపిస్తుందని ఆయన చెప్పారు.పాము పట్టుకవడానికి వచ్చారని తెలియడంతో వెంటనే అక్కడ జనం గుమిగూడతారని, జనం అలికిడికి ఆ పాము భయంతో, కోపంతో ఉండే అవకాశం ఉంటుందని, కాబట్టి దానిని పట్టుకునే సమయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని రామేశ్వరన్ సూచిస్తున్నారు."కోయంబత్తూర్ వంటి పశ్చిమ కనుమల దిగువ ప్రాంతాల్లో కింగ్ కోబ్రాలు పెద్దసంఖ్యలో కనిపిస్తాయి. అవి కాటువేస్తే బతకడం చాలా కష్టం. ఎవరైనా కోబ్రా కాటుకి గురైతే,


# వక్ఫ్ మొత్తం సంపద ఎంత, ఏయే రాష్ట్రాల్లో ఎన్ని ఆస్తులున్నాయి?

వక్ఫ్ సవరణ బిల్లు -2025 పార్లమెంటు ఆమోదం పొందింది.కొత్త బిల్లులోని నిబంధన ప్రకారం, వరుసగా ఐదేళ్లు ఇస్లాంను ఆచరించి, ఆస్తిపై యాజమాన్య హక్కుల కలిగిన వ్యక్తి మాత్రమే ఆ ఆస్తిని దానం చేయగలరు. అలాగే కొత్త బిల్లులో సర్వే నిర్వహించే అధికారం వక్ఫ్ కమిషనర్ నుంచి కలెక్టర్‌కు బదిలీ అయింది.ప్రభుత్వ ఆధీనంలో ఉన్న వక్ఫ్ ఆస్తికి సంబంధించిన వివాదంలో కలెక్టర్ నిర్ణయాన్ని పరిగణనలోకి తీసుకుంటారు. ఈ బిల్లు ప్రకారం, వక్ఫ్ ట్రిబ్యునల్ నిర్ణయం అంతిమం కాదు.ముస్లిం సంస్థలు, ప్రతిపక్షాల నుంచి ఈ బిల్లుపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నప్పటికీ, వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని ప్రతిపక్షాలు ఆరోపించాయి.
"ఇది రాజ్యాంగంపై దాడి. ఇవాళ ముస్లింలను లక్ష్యంగా చేసుకున్నారు, రేపు మరో వర్గం లక్ష్యంగా మారవచ్చు" అని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్టుచేశారు.ఈ కొత్త సవరించిన చట్టాన్ని సవాలు చేయడానికి అనేక ముస్లిం సంస్థలు వ్యూహాలను రూపొందిస్తున్నాయి.వక్ఫ్ సవరణ బిల్లుపై సుప్రీంకోర్టు న్యాయవాది ఫుజల్ అహ్మద్ ఆయుబి మాట్లాడుతూ "వక్ఫ్ భూమి ప్రభుత్వానికి చెందినది కాదు. ఇది ప్రజలు తమ సొంత ఆస్తి నుంచి విరాళంగా ఇచ్చిన భూమి. కానీ ప్రభుత్వ భూమిని వక్ఫ్ స్వాధీనం చేసుకున్నట్లుగా ప్రభుత్వం చూపుతోంది" అని అన్నారు."అమాయకత్వంతోనో లేదా రాజకీయ కారణాల వల్లో, సభ్యుల మనసుల్లో చాలా అపోహలు ఉన్నాయి. వాటిని వ్యాప్తి చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి" అని లోక్‌సభలో ఈ బిల్లుపై చర్చ సందర్భంగా హోంమంత్రి అమిత్ షా ప్రతిపక్షాన్ని ఉద్దేశించి ఆరోపించారు."ఈ చట్టం ముస్లిం సమాజం మతపరమైన హక్కులు, ఆస్తుల్లో జోక్యం చేసుకుంటుందని కొంతమంది పుకార్లు వ్యాప్తి చేస్తున్నారు. ఇది పూర్తిగా అవాస్తవం. మైనారిటీలను భయపెట్టి ఓటు బ్యాంకుగా ఉపయోగించుకునే కుట్ర మాత్రమే" అని అమిత్‌షా అన్నారు. ప్రభుత్వ డేటా ప్రకారం, వక్ఫ్‌కు దాదాపు 9.4 లక్షల ఎకరాల భూమి ఉంది. రక్షణ మంత్రిత్వ శాఖ, రైల్వేల తర్వాత భారత్‌లో ఎక్కువభూములుంది వక్ఫ్‌కే. రక్షణ మంత్రిత్వ శాఖకు 17 లక్షల95వేల ఎకరాల భూమి ఉండగా, రైల్వే దగ్గర దాదాపు 12 లక్షల ఎకరాల భూమి ఉంది.2009లో యూపీఏ ప్రభుత్వం వంసి(వక్ఫ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఆఫ్ ఇండియా) పోర్టల్‌ను ఏర్పాటుచేసింది. వక్ఫ్ ఆస్తుల సమాచారం ఆధారంగా ఈ పోర్టల్ పనిచేస్తుంది.ఈ భూమి విస్తీర్ణం కొన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కంటే ఎక్కువ. గోవా మొత్తం వైశాల్యం 9లక్షల14 వేల ఎకరాలు (3,702 చదరపు కి.మీ).దేశ రాజధాని దిల్లీ మొత్తం వైశాల్యం 3లక్షల 66వేల ఎకరాలు (1,484 చదరపు కి.మీ).కేంద్రపాలిత ప్రాంతం దాద్రా నగర్ హవేలి 1.21 లక్షల ఎకరాలలో విస్తరించి ఉండగా, చండీగఢ్ వైశాల్యం దాదాపు 28,000 ఎకరాలు.వక్ఫ్ ఆస్తి ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదని షియా వర్గం నాయకుడు కల్బే జావాద్ చెప్పారు.వేరే మతాల్లో ఇది ఎందుకు వర్తించదని ఆయన ప్రశ్నిస్తున్నారు."అనేక ఆలయాల్లో బంగారు నిల్వలు ఉన్నాయి. ఈ బంగారం రిజర్వ్ బ్యాంకుకు చేరితే, డాలర్ విలువ రూపాయికి సమానం అవుతుంది. ప్రభుత్వం అలాంటి పని చేయగలదా?" అని ఆయన అడిగారు. వంసి పోర్టల్ ప్రకారం, వక్ఫ్‌కు 8,72,324 స్థిరాస్తులు, 16,713 చరాస్తులను గుర్తించారు. వీటిలో 97 శాతం ఆస్తులు కేవలం 15 రాష్ట్రాల్లోనే ఉన్నాయి.వంసి




పోర్టల్ ప్రకారం, 58,890 ఆస్తులు ఆక్రమణలకు గురయ్యాయి. 4,36,179 ఆస్తుల గురించి సైట్‌లో ఎలాంటి సమాచారం అందుబాటులో లేదు. 13,000 ఆస్తులు కేసుల్లో ఉన్నాయి.మొత్తం వక్ఫ్ ఆస్తులలో ఎలాంటి వివాదం లేనిని 39శాతం మాత్రమే అని వాంసి పోర్టల్ తెలియజేస్తోంది.దిల్లీలో దాదాపు 123 వక్ఫ్ ఆస్తులను కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. వాటిని యూపీఏ ప్రభుత్వం వక్ఫ్‌కు తిరిగి ఇచ్చింది. దీనిపై వివాదం కొనసాగుతోంది.ఫిబ్రవరి 9, 2022 నాటి మైనార్టీ వ్యవహారాల మంత్రిత్వశాఖ డేటాప్రకారం ఉత్తరప్రదేశ్‌లో దాదాపు 2,15,000 వక్ఫ్ ఆస్తులు ఉండగా, పశ్చిమ బెంగాల్‌లో దాదాపు 80,480, ఆంధ్రప్రదేశ్‌లో 10,708, గుజరాత్‌లో 30,881 ఆస్తులు ఉన్నాయి.వక్ఫ్‌కు బిహార్‌లో దాదాపు 8,600 ఆస్తులు ఉన్నాయి.
అయితే, ఈ గణాంకాలు 2025 లో పెరిగాయి.ఇప్పుడు ఉత్తరప్రదేశ్‌లోనే 2,32,000 వక్ఫ్ ఆస్తులున్నాయి.ప్రస్తుత డేటా ప్రకారం, మసీదుల తర్వాత వక్ఫ్ ఆస్తి ఎక్కువగా స్మశాన వాటికల పేరుతో ఉంది. ఇది దాదాపు లక్షా 5వేల ఎకరాలు. మసీదుల పేరుతో లక్షా19వేల ఎకరాలు ఉంది.ఇమామ్‌బాడ లేదా అసురానా పేరుతో 17 వేల ఆస్తులు, మదర్సాల పేరుతో 14 వేల ఆస్తులు ఉన్నాయి. సమాధులు, దర్గాల పేరుతో దాదాపు 34 వేల ఆస్తులున్నాయి.దాదాపు వ్యాపార ప్రాధాన్యం కలిగిన 1,13,000 ఆస్తులు 92,000 ఇళ్లు ఉన్నాయి. దాదాపు 1,40,000 ఆస్తులు వ్యవసాయ భూమి."1913 నుంచి 2013 వరకు, వక్ఫ్ బోర్డు మొత్తం భూమి 18 లక్షల ఎకరాలు. ఇది 2013 నుంచి 2025 మధ్య మరో 21 లక్షల ఎకరాలు పెరిగింది" అని అమిత్ షా చెప్పారు."ఈ 39 లక్షల ఎకరాల భూమిలో, 21 లక్షల ఎకరాల భూమి 2013 తర్వాత పెరిగింది. లీజుకు ఇచ్చిన ఆస్తులు 20 వేలు. కానీ రికార్డుల ప్రకారం, ఈ ఆస్తులు 2025లో సున్నాగా మారాయి. ఈ ఆస్తులు అమ్ముడుపోయాయి" అని అమిత్ షా తెలిపారు.వక్ఫ్ చట్టంలో రెండు రకాల ఆస్తుల ప్రస్తావన ఉంది. మొదటి వక్ఫ్ అల్లా పేరుతో ఉంటుంది, అంటే, అల్లాకు అంకితం చేసిన వారసత్వ హక్కులు లేని ఆస్తి.రెండవ రకం వక్ఫ్ అలాల్ ఔలాద్... అంటే వారసులు చూసుకునే వక్ఫ్ ఆస్తి.ఈ రెండవ రకం వక్ఫ్‌కు సంబంధించి కొత్త బిల్లులో నిబంధన ఉంది. ఇది మహిళల వారసత్వ హక్కును హరించకూడదుఅలా దానం చేసిన ఆస్తి వక్ఫ్ పరిధిలోకి వచ్చిన తర్వాత, జిల్లా కలెక్టర్ దానిని వితంతువులు లేదా తల్లిదండ్రులు లేని పిల్లల సంక్షేమం కోసం ఉపయోగించవచ్చు.వక్ఫ్ అంటే ఇస్లాంను ఆచరించే వ్యక్తి అల్లా పేరుతో లేదా మతపరమైన లేదా దాతృత్వ ప్రయోజనాల కోసం ఇచ్చే ఏదైనా చరాస్తి లేదా స్థిరాస్తి.
ఈ ఆస్తి సమాజ ఆస్తిగా మారుతుంది. సంక్షేమం దీని ఉద్దేశం. అల్లా తప్ప మరెవరూ ఆ ఆస్తి యజమాని కారు. కాలేరు."వక్ఫ్ అనేది అరబిక్ పదం, దీని అర్థం ఉండడం. ఒక ఆస్తిని అల్లా పేరు మీద వక్ఫ్ చేసినప్పుడు, అది శాశ్వతంగా అల్లా పేరు మీద ఉంటుంది. దానిలో ఎటువంటి మార్పు సాధ్యం కాదు" అని వక్ఫ్ వెల్ఫేర్ ఫోరం చైర్మన్ జావేద్ అహ్మద్ చెప్పారు.'ఒక ఆస్తి వక్ఫ్‌గా మారిన తర్వాత, అది ఎప్పటికీ వక్ఫ్‌గానే ఉంటుంది' అని 1998 జనవరిలో సుప్రీంకోర్టు కూడా వ్యాఖ్యానించింది.ఈ బిల్లుకు అనుకూలంగా మాట్లాడుతూ, "ఈ సవరణ ద్వారా, కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ఆస్తి విషయంలో ఏకపక్షాన్ని అరికడుతుంది. భూ మాఫియాలతో కుమ్మక్కై వక్ఫ్ ఆస్తులను విక్రయించడం లేదా లీజుకు ఇవ్వడం వంటి అక్రమాలను అరికడుతుంది" అని ఆల్ ఇండియా ముస్లిం జమాత్ జాతీయ అధ్యక్షుడు మౌలానా ముఫ్తీ షాబుద్దీన్ రజ్వీ బరేల్వీ అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుకు ఆయన అనుకూలంగా ఉన్నారు.బుధవారం(ఏప్రిల్ 2) లోక్‌సభలో ఈ బిల్లుపై చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్షాల మధ్య వాడీవేడి చర్చ జరిగింది.కాంగ్రెస్, ఎస్పీ, టీఎంసీ సహా ఇండి కూటమి పార్టీలు ఈ బిల్లును వ్యతిరేకించాయి. బీజేపీ మిత్రపక్షాలు టీడీపీ, జేడీయూ ఈ బిల్లుకు మద్దతిచ్చాయి.మసీదుల నిర్వహణ లేదా మతపరమైన కార్యకలాపాల్లో ప్రభుత్వం జోక్యం చేసుకోబోదని లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశపెడుతూ కిరణ్ రిజిజు అన్నారు.

# సైనసైటిస్‌కు స్వస్తి




**వాన చినుకులకు కొందరు మురిసిపోతారు. కానీ మరికొందరు భయపడతారు. వర్షంలో తడిస్తే ఆరోగ్య సమస్యలు ఎక్కడ వస్తాయోనని వారి బాధ. చలికి.. చల్లగాలికి.. వర్షానికి అలా వేధించే సమస్యే సైనసైటిస్. చూడడానికి చిన్న సమస్యగానే కనిపించినా ఇది ప్రమాదకరమైంది. దీనినెలా గుర్తించాలి? చికిత్స ఏంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? తెలుసుకొని సైనస్‌కు స్వస్తి పలుకుదాం.ఆధునిక జీవనశైలి సైనసైటిస్ సమస్యను తీవ్రతరం చేస్తున్నది. ప్రతి పదిమందిలో ఐదుగురు సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. వ్యాధి నిరోధక శక్తి లోపించడం కూడా దీనికి కారణం అవుతున్నది. వాతావరణంలో మార్పులు వస్తే కొందరు ఎక్కడ తమకు సైనసైటిస్ సమస్య వస్తుందేమోనని భయపడుతున్నారని చెప్తున్నారు సౌత్ కొరియాలోని యూనివర్సిటీ ఆఫ్ ఉల్సాన్ నిపుణులు. జీవనశైలి మార్చుకుంటే ఈ సమస్యను ప్రారంభంలోనే అధిగమించవచ్చు అని చెప్తున్నారు.**



సైనసైటిస్ అంటే?: కపాలంలో గాలితో నిండిన కుహరాన్ని సైనస్ అంటారు. మ్యూకస్ మెంబ్రేన్ అనే మెత్తటి పొరతో సైనస్ కప్పబడి పలుచటి ద్రవపదార్థాన్ని తయారుచేస్తుంది. ఇది మనం ఊపిరి పీల్చినప్పుడు శరీరంలోకి ప్రవేశించిన గాలికి సరైన ఉష్ణోగ్రత, తేమ కల్పిస్తుంది. కపాలంలోని ఎముకల్లో గాలి ఉండడం వల్ల వాటి బరువు తగ్గించడంలో క్రియాశీలకంగా పనిచేస్తుంది. అంతేకాదు.. మనం మాట్లాడినప్పుడు శబ్దం రావడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. కొన్నిసార్లు ఎలాంటి పొర అడ్డులేకుండా సైనస్ నేరుగా ముక్కు రంధ్రంలోకి తెరుచుకుంటుంది. ఆ సమయంలో స్రవించిన స్రావాలు వాటి మార్గంలో అడ్డుపడటం వల్ల శ్వాస సమస్యలు ఏర్పడుతాయి. దీనినే సైనసైటిస్ అంటారు.

**లక్షణాలు** : తలనొప్పి, ముక్కు దిబ్బడ, నీరు కారడం, దగ్గు, జలుబు సైనసైటిస్ లక్షణాలు. వాతావరణం మారినప్పుడల్లా వైరస్, బాక్టీరియా, ఇన్ఫెక్షన్ల వల్ల సైనసైటిస్ వస్తుంటుంది.

ఎన్ని రకాలు? : సింపుల్‌గా చెప్పాలంటే కళ్లు, ముక్కు పక్కభాగం ఎముకల్లో ఉండే సన్నని గాలితో నిండిన సైనస్ భాగం ఇన్ఫెక్షన్లతో వాచిపోవడాన్ని సైనసైటిస్ అంటారు. దీనిలో ఫ్రాంటల్, పారానాసల్, ఎత్మోయిటల్, యాగ్జిలరీ, స్ఫినాయిడల్ వంటి రకాలు ఉన్నాయి. కానీ ముఖ్యంగా వీటిని మూడు రకాలుగా చెప్తారు. ఒక్కో దశలో ఒక్కో రకమైన తీవ్రతతో ఉంటుంది.

1. అక్యూట్ సైనసైటిస్
2. సబ్ అక్యూట్ సైనసైటిస్
3. క్రానిక్ సైనసైటిస్

అక్యూట్ సైనసైటిస్ వారం రోజులుంటుంది. సబ్ అక్యూట్ 4-8 వారాలుంటుంది. క్రానిక్‌ను దీర్ఘకాలిక సైనసైటిస్ అంటారు. ఇది 8-10 వారాలు బాధిస్తుంది. ఇండియాలో కన్నా అమెరికాలో సైనసైటిస్ సమస్యలు ఎక్కువ అని సర్వేలు చెప్తున్నాయి. 2.4 లక్షల మంది అమెరికన్లు సైనసైటిస్‌తో బాధపడుతున్నారట. వ్యాధిని తేలికగా తీసుకోవడమే వ్యాధి తీవ్రతకు కారణంగా చెప్పుకోవచ్చు. ఆపరేషన్ చేసినా కూడా సరైన జీవనశైలి లేకపోతే ఈ సమస్య మళ్లీ వచ్చే ప్రమాదం ఉంది.

ఎలాంటి సమస్యలు?: సైనసైటిస్ వల్ల సైనస్ భాగంలో తీవ్రమైన ఒత్తిడి, నొప్పి కలుగుతాయి. చీముతో కూడిన స్రావాలు ముక్కు నుంచి బయటకు వస్తాయి. ముక్కు దిబ్బడగా ఉంటుంది. ముక్కులో ఇన్ఫెక్షన్లు మొదలవుతాయి. కొన్నిసార్లు సూక్ష్మజీవులు ఎక్కువగా ఉన్న నీళ్లలో ఈత కొట్టడం వల్ల అవి సైనస్‌లోకి ప్రవేశించి వ్యాధిని కలిగిస్తాయి. స్విమ్మింగ్ పూల్స్‌లో క్లోరిన్ ఎక్కువగా ఉంటే కూడా ఆ గాలి ముక్కు రంధ్రాల ద్వారా సైనస్‌లోకి చేరి మ్యూకస్ మెంబ్రేన్ వాచిపోతుంది. దంతాలలో వచ్చే ఇన్‌ఫెక్షన్ వల్ల కూడా సైనస్ సమస్యలు వస్తాయి. దీర్ఘకాలికంగా సైనసైటిస్ వ్యాధితో బాధపడే వారు కనురెప్పల వాపు, కనుగుడ్లు పక్కకు జరిగి ఉండటం, కన్ను నరం దెబ్బతిన్నప్పుడు చూపు కోల్పోవడం, వాసన తెలియక పోవడం, తరచూ జ్వరం రావడం, ఎదుగుదల లోపాలు వంటి సమస్యలు వస్తాయి.ఇతర సమస్యలూ కారణమే: వేరే ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే వాటి వల్ల కూడా సైనసైటిస్ సోకుతుంది. పుష్టికరమైన ఆహారం తీసుకోకపోవడం, చికెన్ పాక్స్, కోరింత దగ్గు, డయాబెటీస్ సమస్యలు ఉన్నట్లయితే సైనసైటిస్ వస్తుంది. చాలా కేసుల్లో సైనసైటిస్ వైరల్ ఇన్‌ఫెక్షన్‌గా మారుతుంది. తర్వాత బాక్టీరియా చేరి సైనస్ సమస్యగా మారుతుంది. ఈ హానికర సూక్ష్మజీవుల్లో స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, హీమోఫిలస్ ఇన్‌ఫ్లూయెంజా, స్టెఫైలోకోకస్ ఆర్‌ఈయస్ వంటి వాటివల్ల కూడా సైనసైటిస్ సమస్య వస్తుంది. మ్యూకోసల్ మెంబ్రేన్, సైనస్ ఎముకల మీద కూడా ప్రభావం వల్ల.. దంతాలకు ఉన్న అంటు సైనస్‌లకు వ్యాపించడం వల్ల సైనసైటిస్ సమస్య వస్తుంది.వ్యాధి నిర్ధారణ: ముఖం భారంగా ఉండటం, తలనొప్పి, గొంతులోకి ద్రవం కారటం, చెవిలో చీము పట్టడం, కోపం, మానసిక స్థైర్యం కోల్పోవటం, అలసట, విసుగు, పనిపై శ్రద్ధ లేకపోవటం వంటి లక్షణాలు వరుస క్రమంలో ఉంటే సైనసైటిస్‌గా గుర్తించాలి. దీనిని సీటీ స్కానింగ్, ఎక్స్‌రే ద్వారా నిర్ధారిస్తారు.

**కారణమేంటి?**

సైనస్‌లో సరైన వెంటిలేషన్ లేకపోవడం ముఖ్య కారణం. సాధారణంగా సైనస్‌లో మ్యూకస్ ద్రవాలు సీలియరీ మూమెంట్ వల్ల ఆస్టియాను చేరి అక్కడ నుంచి ముక్కు రంధ్రాల్లోకి చేరుతాయి. ఇది జరుగకుండా సైనస్‌లో తయారయ్యే దార్థాలు నిల్వ ఉండి విధులకు ఆటంకం కలిగిస్తాయి. ముఖ్యంగా నాసికా కవచం, స్ఫుటం నిర్మాణంలో తేడాలు ఏర్పడతాయి. కొందరికి ముక్కులోని ద్రవాల చిక్కదనం వల్ల కూడా ఈ సమస్య వస్తుంది. ఒకసారి సైనసైటిస్ వచ్చి మ్యూకోసా దెబ్బతింటే పదే పదే వచ్చే అవకాశాలు ఉన్నాయి. వాతావరణం తేమగా, చల్లగా ఉన్నప్పుడు వాటి ప్రభావం వల్ల సైనసైటిస్ వస్తుంది.

**చికిత్స:** అమాక్సిసిల్లిన్ లేదా ఆంపిసిల్లీన్ మందులు ఇవ్వవచ్చు. ఓరల్ డ్రిక్సోరాల్, డిమెటాప్ మందులతో కూడా తగ్గుతుంది. స్టీమ్‌ను పీల్చుకొనుట ద్వారా హీట్‌ను కలిగించుట ద్వారా ముక్కు నుంచి స్రావాలు బయటకు రప్పించి ఉపశమనం కలిగించవచ్చు. నాసల్ స్ప్రేలు కొంతవరకు ఉపశమనాన్ని కలిగిస్తాయి. మందులకు తగ్గకపోతే మాత్రం శస్త్రచికిత్స ద్వారా సైనస్‌కు కారణమైన దుర్మాంసాన్ని తొలగించవచ్చు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

- ఎలర్జీ కలిగించే వస్తువులను దూరంగా ఉంచాలి.
- తగిన పోషకాహారం తీసుకోవాలి. వ్యాయామం చేయాలి. తగినంత విశ్రాంతి తీసుకోవాలి. వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకోవాలి.
- శ్వాసకోశ అంటువ్యాధులతో బాధపడుతూ ఉన్న వ్యక్తులకు దూరంగా ఉండాలి.
- శ్వాసకోశ వెలుపలి భాగాల్లో అంటు 7- 10 రోజుల కంటే ఎక్కువ ఉండకుండా చూసుకోవాలి.
- ముక్కు నుండి వచ్చే స్రావాల రంగు మారినా లేదా చెడు వాసన వస్తున్నా డాక్టర్‌ను సంప్రదించాలి.
- టాన్సిలైటిస్‌తో బాదపడుతున్నవారు వెంటనే ఈఎన్‌టీ నిపుణులను సంప్రదించాలి.



## వయసును మరిపించి.. దీర్ఘాయువుకు బాటలు పరిచి..!

శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, పోషకాల గనిగా పేరొందిన మష్రూమ్స్ ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. మష్రూమ్స్‌లో ఔషధ గుణాలు పుష్కలంగా లభిస్తుండటంతో ఇవి ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన ఆహారంగా పేరొందాయి. వయసు మీదపడటం ద్వారా వచ్చే లక్షణాలను దీటుగా నిలువరించి వృద్ధాప్యాన్ని జాప్యం చేయడంలో మష్రూమ్స్ కీలకంగా పనిచేస్తాయని చెబుతున్నారు.ఏజింగ్‌కు అడ్డుకట్ట వేసి ఆరోగ్యానికి మేలు చేకూర్చే యాంటీఆక్సిడెంట్స్ వీటిలో లభిస్తాయి. వీటిని తరచూ తీసుకుంటే దీర్ఘాయువు చేకూరడంతో పాటు ఆరోగ్యంగా వయసు మీరే ప్రక్రియకు తోడ్పాటు అందిస్తాయి. రీషీ మష్రూమ్స్ అనే వెరైటీ పుట్టగొడుగులు ఆరోగ్యం, దీర్ఘాయువును అందిస్తుంది. అందుకే వీటిని దశాబ్ధాలుగా చైనా వైద్య ప్రక్రియల్లో వినియోగిస్తున్నారు.మష్రూమ్స్‌లో దీర్ఘాయువును ప్రేరేపించే ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని, వాపు ప్రక్రియను నివారిస్తాయని 2021లో న్యూట్రిషన్ జర్నల్‌లో ప్రచురితమైన పరిశోధన వెల్లడించింది. మష్రూమ్స్ బీపీని తగ్గించడంతో పాటు మధుమేహ నియంత్రణ, కొవ్వును తగ్గించడం, మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, ప్రేవుల ఆరోగ్యాన్ని కాపాడటం వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలకు ఉపకరిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

## చిన్న పిల్లల్లో ఇమ్యూనిటీ పెరగాలంటే ఏం చేయాలి?


పెద్దలైనా, పిల్లలైనా వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే రోగ నిరోధక శక్తి మెరుగ్గా ఉండాలి. అప్పుడే ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉంటారు. అయితే, పసిపిల్లలకు ఇమ్యూన్ సెల్స్ తల్లి పాల ద్వారా వస్తాయి. అలాగే, వయసుకు తగిన వ్యాక్సిన్లు వేయిస్తుంటే, చాలా రకాల ఇన్ఫెక్షన్ల నుంచి పిల్లలను కాపాడుకోవచ్చు. అలాగే పోషకాహారం అందించడం ద్వారా కూడా ఇమ్యూనిటీ పెరుగుతుంది. తల్లి పాలలోని కొలోస్ట్రమ్ పిల్లల్లో ఇమ్యూనిటీని పెంచుతుంది. పుట్టినప్పటి నుంచీ కనీసం ఆరు నెలలపాటు తల్లి పాలు తాగితే వాళ్ల రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉంటుందని ఎన్నో అధ్యయనాలు చెప్తున్నాయి.ఖనిజ లవణాలన్నిటిలోకి జింక్ పిల్లల ఇమ్యూనిటీ సిస్టమ్‌పై ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. ఇది బీన్స్, నట్స్ వంటి ప్రొటీన్ ఫుడ్స్‌లో పుష్కలం.తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరల్లోని యాంటీ ఆక్సిడెంట్స్ కణాలను పాడవకుండా కాపాడుతాయి. వ్యాధుల బారినుంచి రక్షిస్తాయి. బెర్రీస్, బ్రొకోలీ, పాలకూర, ఆవాల ఆకులు (మస్టర్డ్ లీవ్స్) మొదలైన వాటిలో యాంటీ ఆక్సిడెంట్స్ చాలా ఉంటాయి.గట్ హెల్త్ కూడా చాలా ముఖ్యం. జీర్ణ వ్యవస్థ పనితీరు బాగుంటేనే ఇన్ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. శరీరంలో మంచి బ్యాక్టీరియా పెరగాలన్నా, పేగు మార్గాలు దృఢంగా ఉండాలన్నా ప్రోబయాటిక్స్ పుష్కలంగా ఉండే ఆహారం పిల్లలకు ఇవ్వాలి. రోజూ పెరుగుతోపాటు ఒక పండు కచ్చితంగా పెట్టాలి. కొంచెం పెద్ద పిల్లలైతే పెరుగులో క్యారెట్, కీరా తరుగు వేసి ఇస్తే ఇష్టంగా తింటారు. పిల్లలకు రోజూ 10 నుంచి 14 గంటల నిద్ర అవసరం. అది కూడా మధ్యలో ఎలాంటి ఆటంకం లేకుండా



ఉండాలి. రాత్రి నిద్ర పుచ్చే ముందు గోరు వెచ్చని నీళ్లతో స్నానం చేయించడం, లైట్‌గా మసాజ్ చేయడం, కొంతసేపు పుస్తకం చదివించడం వంటివి చేయాలి. సరిపడా నిద్రపోయే పిల్లలు అంత త్వరగా ఇన్ఫెక్షన్ల బారిన పడరు. యాంటీ బయాటిక్స్ త్వరగా పని చేస్తాయన్న మాట నిజమే. అయినా సరే, వాటికి దూరంగా ఉండాలి. ఎందుకంటే, అవి శరీరంలోని మంచి బ్యాక్టీరియాను పూర్తిగా తొలగిస్తాయి. దానివల్ల పిల్లల్లో రోగ నిరోధక శక్తి తగ్గుతుంది.

## నైట్ షిఫ్ట్ చేస్తున్నారా? ఆరోగ్యం కోసం కచ్చితంగా పాటించాల్సిన రూల్స్ ఇవే!!

**చాలామంది ఐటీ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు రాత్రిళ్లు పని చేస్తూ ఉంటారు. ఇక నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు ఏం చేయాలి? ఏం చేయకూడదు? ఇప్పుడు తెలుసుకుందాం. నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్ర ఆపుకోవటానికి ఏది పడితే అది తినటం, తాగటం చేస్తుంటారు. కానీ అది మంచిది కాదు. అర్ధరాత్రి దాటిన తర్వాత నిద్ర వస్తుందని కాఫీలు, టీలు తాగకూడదు . దీంతో ఉదయం నిద్ర పోవడానికి చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంటుంది. అంతేకాదు అనేక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు శరీరం డీహైడ్రేట్ కాకుండా నీరు ఎక్కువగా తాగాలి . మజ్జిగ, జావా ఇలాంటివి తీసుకోవాలి. దీంతో శరీరం అలసి పోకుండా ఉంటుంది. నైట్ డ్యూటీ చేసే వాళ్ళు రాత్రివేళ మసాలాలు, కొవ్వు అధికంగా ఉండే ఆహారాలు, కార్బోహైడ్రేడ్స్**



**ఎక్కువగా ఉండే ఆహారాలు తినకూడదు. ఒకవేళ రాత్రి సమయంలో తినాలి అనుకుంటే డ్రై ఫ్రూట్స్, ఫ్రూట్స్, సలాడ్స్ వంటివి తీసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.**

హరిహర వీరమల్లు షూటింగ్ లో భారీ అగ్నిప్రమాదం...

ఉదయం, సాయంత్రం కాసేపైనా వ్యాయామం యోగా వంటివి చేస్తే శారీరక, మానసిక సమస్యలు వచ్చే అవకాశం ఉండదు.మద్యపానం అస్సలు మంచిది కాదు. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు మద్యం సేవిస్తే పని సరిగా చేయలేక ఒత్తిడితో ఇబ్బంది పడతారు.కాబట్టి జాగ్రత్త. ప్రతిరోజూ కాసేపు ఎండ తగిలేలా చూసుకోవాలి. శరీరానికి ఎండ తగలకుండా ఉంటే ఆరోగ్యం పాడవుతుంది. ఇక నైట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్రపోయే సమయాన్ని విభజించుకోవాలి. వాళ్ళు నిద్ర పోవాలి ఉదయం పూట నాలుగు గంటలు, మళ్లీ డ్యూటీ సమయానికి ముందు మరో రెండు మూడు గంటలు నిద్ర పోవాలి. నిద్ర పోవడానికి వీలుగా ఇంట్లో బెడ్ రూమ్ సిద్ధం చేసుకొని, కుటుంబ సభ్యులకు సహకరించవలసిందిగా ముందే చెప్పి పెట్టుకోవాలి. నిద్ర సమయంలో సెల్ ఫోన్ మ్యూట్ పెట్టుకుంటే మంచిది. రాత్రివేళ డ్యూటీ చేసే వాళ్ళు ఇంట్లో పనులు చేయడానికి కూడా నిర్దిష్టమైన సమయాన్ని కేటాయించుకోవాలి. పక్కాగా షెడ్యూల్ చేసుకోవాలి.మధుమేహం, హైబీపీ ఉన్నవారు ఆరోగ్య విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. వైద్యుల సలహా మేరకు మందులు వేసుకోవాలి. శరీరంలో ఏ చిన్న మార్పు కనిపించినా వైద్యుల్ని సంప్రదించి వైద్యుల సూచన ప్రకారం మందులు వాడాలి.

## ఎడిటోరియల్

# వక్ఫ్ బిల్లు వివాదం: ఒక విశ్లేషణ

వక్ఫ్ బిల్లు భారత దేశంలో వివాదాస్పద అంశంగా మారింది. సమాజంలోని వివిధ వర్గాలలో ఆందోళనలను రేకెత్తిస్తోంది. ఇది ప్రధానంగా వక్ఫ్ ఆస్తుల నిర్వహణ, నియంత్రణతో వ్యవహరిస్తుండగా ఇస్లామిక్ చట్టం ప్రకారం మతపరమైన లేదా దాతృత్వ ప్రయోజనాల కోసం విరాళంగా ఇవ్వబడిన ఆస్తులు ఈ బిల్లు భూమి హక్కులు, రాజ్యాంగ నిబంధనలు, మతపరమైన స్వయం ప్రతిపత్తిపై చర్చను రేకెత్తించింది. ౧%-%వక్ఫ్ చట్టం, 1995, భారతదేశంలో వక్ఫ్ ఆస్తుల నిర్వహణను నియంత్రిస్తుంది. ఈ ఆస్తులను పర్యవేక్షించడానికి, నిర్వహించడానికి, అవి ఉద్దేశించిన లబ్ధిదారులకు సేవ చేస్తాయని నిర్ధారించుకోవడానికి ఇది వక్ఫ్ బోర్డులను ఏర్పాటు చేసింది.అయితే, సంవత్సరాలుగా, అవినీతి, ఆస్తుల దుర్వినియోగం, వక్ఫ్ ఆస్తులపై అక్రమ ఆక్రమణల ఆరోపణలు రావడంతో వక్ఫ్ ఆస్తుల రక్షణ కోసం, సంస్కరణల కోసం కొన్ని వర్గాల వారు డిమాండ్లకు దారితీశాయి. ప్రభుత్వం ప్రతిపాదించిన తాజా సవరణలు దుర్వినియోగాన్ని నిరోధించడానికి, అలాగే పారదర్శకతను నిర్ధారించడానికి, వక్ఫ్ ఆస్తుల నిర్వహణను క్రమబద్ధీకరించడానికి ప్రయత్నించాయి. అయితే, ఈ సవరణలు ముస్లిం సమాజం సంప్రదాయంగా వస్తున్న హక్కులను ఉల్లంఘిస్తాయని, మతపరమైన నిధులపై రాష్ట్ర నియంత్రణకు దారితీస్తుందని, ముస్లింల ఆస్తులపై కన్నేసిన పార్టీ తమ ఆస్తులను దోచుకోడానికి బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని మరి కొందరు ముస్లింలు, ఇతర లౌకిక వాదులు, విమర్శకులు వాదిస్తున్నారు.మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకారం, భారత దేశంలో సుమారు 8 లక్షల వక్ఫ్ ఆస్తులు విస్తరించి ఉన్నాయి. ఇవి సుమారు 6 లక్షల ఎకరాల భూమిని కలిగి ఉన్నాయి. వక్ఫ్ బోర్డు సమష్టిగా దాదాపు రూ. 1.2 లక్షల కోట్ల విలువైన ఆస్తులను పర్యవేక్షిస్తుంది. ఈ విస్తారమైన ఆస్తులు ఉన్నప్పటికీ వాటి దుర్వినియోగం, ఆక్రమణలు, అక్రమాలకు సంబంధించిన ఫిర్యాదులు వ్యవస్థను పీడిస్తున్నాయి. 2009లో వక్ఫ్ ఆస్తులపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) నివేదిక ప్రకారం, దాదాపు 70% వక్ఫ్ ఆస్తులు ప్రైవేట్ వ్యక్తులు, ప్రభుత్వ సంస్థలు, ఇతర కార్పొరేట్ సంస్థల ఆక్రమణకు గురవుతున్నాయి. ఇది సమస్య సంక్లిష్టత, స్థాయిని ప్రధానంగా ప్రస్తావించింది. దీనికి చట్టపరమైన జోక్యం అవసరమని బిజెపి ప్రభుత్వం వాదిస్తోంది.వక్ఫ్ బోర్డులకు జవాబుదారీతనం, పారదర్శకత లేదని వాదిస్తూ బిజెపి వక్ఫ్ చట్టానికి సవరణల కోసం చురుకుగా ఒత్తిడి చేసింది. వక్ఫ్ ఆస్తులను ప్రైవేట్ లాభాల కోసం, మరి కొన్ని సందర్భాల్లో వారి మతపరమైన లేదా దాతృత్వ ఉద్దేశా నికి అనుగుణంగా లేని కార్యకలాపాల కోసం కూడా దుర్వినియోగం చేస్తున్నారని బిజెపి నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణలు వక్ఫ్ ఆస్తులను కఠినమైన చట్టం పరిశీలనలోకి తీసుకు రావాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. వాటిలో రాష్ట్రం వాటి నిర్వహణలో జోక్యం చేసుకోవడానికి అనుమతించే నిబంధనలు కూడా ఉన్నాయి.కొంతమంది బిజెపి నాయకులు మతపరమైన వ్యక్తిగత చట్టాల స్థానంలో యూనిఫాం సివిల్ కోడ్ (యుసిసి)ని కూడా తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఇది అమలు చేస్తే వక్ఫ్ ఆస్తుల పాలనపై ప్రభావం చూపుతుంది. అయితే, విమర్శకులు బిజెపి వైఖరిని మైనారిటీ హక్కులను నీరుగార్చే ప్రయత్నంగా కూడా చూస్తున్నారు. కొంత మంది రాజకీయ పరిశీలకులు ఈ సవరణలు మతపరమైన నిధులను రాష్ట్ర నియంత్రణలోకి తీసుకురావడానికి విస్తృత ఎజెండాలో భాగమని, వాణిజ్య లేదా మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం వక్ఫ్ భూములను స్వాధీనం చేసుకోవడానికి మార్గం సుగమం చేస్తుందని వాదిస్తున్నారు.ముస్లిం సంస్థలు, పండితులు ప్రతిపాదిత సవరణలను తీవ్రంగా వ్యతిరేకించారు. వీటిని మత స్వయం ప్రతిపత్తిపై ఉల్లంఘనగా పేర్కొన్నారు. ఈ మార్పులు తమ సొంత ఆస్తులపై సమాజ నియంత్రణను తగ్గించగలవని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఎఐఎంపిఎల్‌బి), అనేక వక్ఫ్ బోర్డు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.వక్ఫ్ ఆస్తులు మతపరమైన, దాతృత్వ ప్రయోజనాల కోసం ఉద్దేశించబడినవని, రాష్ట్ర జోక్యానికి లోబడి ఉండకూడదని అనేక ముస్లిం గ్రూపులు వాదిస్తున్నాయి. అనేక వక్ఫ్ ఆస్తులు ప్రధాన పట్టణ ప్రాంతాలలో ఉన్నందున, ప్రభుత్వ పర్యవేక్షణ చివరికి వాణిజ్య ఉపయోగం కోసం ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకునేందుకు దారితీస్తుందనే భయం ఉంది.హిందూ ఆలయ ట్రస్టులు వంటి ఇతర మతపరమైన దాన, ధర్మాల సంస్థలు, వ్యవస్థలు, ఆశ్రమాలు ఎక్కువగా స్వతంత్రంగా ఉన్నప్పటికీ, వక్ఫ్ ఆస్తులను సంస్కరణల కోసం ఎంపిక చేసిన లక్ష్యాలుగా తీసుకుంటున్నారని విమర్శకులు వాదిస్తున్నారు. సవరణలను రూపొందించేటప్పుడు ప్రభుత్వం ముస్లిం సంస్థలను తగినంతగా సంప్రదించలేదని ఆ వర్గం ఆరోపిస్తోందిభారత రాజ్యాంగం మత స్వేచ్ఛను సమర్థిస్తూనే, ప్రజా సంక్షేమం కోసం మత సంస్థలను నియంత్రించడానికి రాష్ట్రాన్ని అనుమతిస్తుంది. సంబంధిత రాజ్యాంగ నిబంధనలలో ఇవి ఉన్నాయి: ఆర్టికల్ 26: మతపరమైన వర్గాలు ఆస్తి నిర్వహణతో సహా వారి స్వంత వ్యవహారాలను నిర్వహించే హక్కును హామీ ఇస్తుంది.ఆర్టికల్ 14 చట్టం ముందు సమానత్వాన్ని నిర్ధారిస్తుంది. ఇతర మత సంస్థలకు స్వయం ప్రతిపత్తిని అనుమతిస్తూ వక్ఫ్ ఆస్తులను లక్ష్యంగా చేసుకోవడం ఈ సూత్రాన్ని ఉల్లంఘించవచ్చని విమర్శకులు వాదిస్తున్నారు. ఆర్టికల్ 300 ఎ: చట్టపరమైన సమర్థన లేకుండా ఏ వ్యక్తి వారి ఆస్తిని కోల్పోకూడదని నిర్ధారిస్తుంది. వక్ఫ్ ఆస్తులను ప్రభావితం చేసే ఏవైనా సవరణలు ఈ రాజ్యాంగ హామీలకు అనుగుణంగా ఉండాలని న్యాయ నిపుణులు విశ్వసిస్తున్నారు. బలవంతపు ప్రజా ప్రయోజనాన్ని అందించకపోతే వక్ఫ్ ఆస్తులను స్వాధీనం చేసుకోవడం లేదా తిరిగి ఉపయోగించడం సాధ్యం కాదని సుప్రీం కోర్టు గతంలో తీర్పు ఇచ్చింది. ఖవక్ఫ్ బిల్లు అనేది సమతుల్య విధానం అవసరమయ్యే సంక్లిష్టమైన సమస్య.పారదర్శకత, జవాబుదారీతనం కోసం ప్రభుత్వం చేస్తున్న ఒత్తిడి సమర్థనీయమే అయినప్పటికీ, మతపరమైన స్వయంప్రతిపతి, ఎంపిక చేసిన లక్ష్యాల గురించి ఆందోళనలను కూడా పరిష్కరించాలి. రాజ్యాంగ విలువలు, సమాజ ఆందోళనలను గౌరవించే పరిష్కారాన్ని కనుగొనడానికి ప్రభుత్వం, ముస్లిం సంస్థల మధ్య నిర్మాణాత్మక సంభాషణ చాలా అవసరం. దుర్వినియోగం నిజమైన ఆందోళన అయితే, సంస్కరణలు వక్ఫ్ ఆస్తులను వేరు చేయడానికి బదులుగా, అన్ని మతపరమైన నిధులలో సమానంగా వర్తింపజేయాలి. అదనంగా, సరైన సంప్రదింపులు, పరిహారం లేకుండా వక్ఫ్ ఆస్తులను మతం కాని ఉపయోగం కోసం తిరిగి ఉపయోగించకుండా చూసుకోవడానికి చట్టపరమైన రక్షణలు ఉండాలి. వక్ఫ్ బిల్లుపై చర్చ చివరికి లౌకికవాదం, మైనారిటీ హక్కుల పట్ల భారతదేశం నిబద్ధతకు పరీక్ష. రాజ్యాంగ రక్షణలను సమర్థిస్తూ పారదర్శకతను నిర్ధారించడం ఈ వివాదాస్పద సమస్యను పరిష్కరించటం కీలకం.

# శాంతి వైపు మావోయిస్టుల చూపు

అపరేషన్ కగార్ పేరుతో దండకారణ్యంలో కొనసాగుతున్న తీవ్ర నిర్బంధం నేపథ్యంలో శాంతి చర్చలకు తాము సిద్ధమేనని భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్ట్) ప్రకటించింది. గతంలో కూడా దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నక్సల్స్‌ను శాంతి చర్చలకు ఆహ్వానించడం ముఖాముఖి చర్చలు జరగడం తెలిసిందే. కానీ అవి చివరకు ఫలించలేదు. ఇప్పుడు మావోయిస్టుల్లో కూడా ఎన్నడూ లేని విధంగా నిస్పృహ ఆవరించినట్టు చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో ఇటీవల ఎన్‌కౌంటర్‌లో బయటపడిన ఒక లేఖ బట్టి తెలుస్తోంది. నక్సలైట్లకు సురక్షిత ప్రాంతమంటూ లేకుండా పోయిందని ఆ లేఖ వెల్లడించింది. అయితే ఇప్పుడు శాంతి చర్చలు జరిపేందుకు అనువైన వాతావరణం తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) డిమాండ్ చేసింది.ఆ పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో తాజాగా విడుదల చేసిన లేఖ బుధవారం వెలుగులోకి వచ్చింది. అయితే మావోలు కొన్ని షరతులు విధించారు. చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర (గడ్చిరోలి), ఒడిశా, జార□ండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఆపరేషన్ కగార్‌ను ఆపేయాలని డిమాండ్ చేశారు. విప్లవ ప్రభావిత ప్రాంతాల్లో సాయుధ బలగాలతో కొత్త క్యాంపులు ఏర్పాటు చేయొద్దన్నారు. ఈ షరతులకు ఒప్పుకుంటే తక్షణమే కాల్పుల విరమణకు సిద్ధమని ప్రకటించారు. ఆపరేషన్ కగార్ పేరుతో సాధారణ ఆదివాసీ ప్రజానీకంతోపాటు అగ్రనేతల వరకు 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, అనేక మందిని చిత్రహింసలకు గురిచేసి చంపేస్తున్నారని, అందుకే ఈ యుద్ధాన్ని జినోసైడ్ (నరసంహారం)గా పేర్కొంటున్నట్టు వెల్లడించింది.

ఈ లేఖకు చత్తీస్‌గఢ్ సిఎం విజయశర్మ స్పందించారు. మొదట ఈ లేఖ సాధికారత ఎంతవరకు ఉందో పరిశీలిస్తామని పేర్కొన్నారు. గతంలో కూడా కొన్ని సందర్భాల్లో శాంతి చర్చలకు మావోయిస్టులు పిలుపునిచ్చారన్నారు. అయితే ఇప్పుడు శాంతి చర్చలకు మావోయిస్టులు విధించిన డిమాండ్లను పరిగణనలోకి తీసుకునేది లేదన్నారు. గతంలో ప్రభుత్వం శాంతిచర్చల కోసం కమిటీలను ఏర్పాటు చేసిందని, ఇప్పుడు మావోయిస్టులే శాంతి చర్చలకు సిద్ధం అవుతుంటే వారు ఒక కమిటీ లేదా ఒక ప్రతినిధిని నియమించాలని ముఖ్యమంత్రి విజయశర్మ సూచించారు. 2026 మార్చి 31 లోగా చత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లు అన్నవారెవరూ లేకుండా నిర్మూలిస్తామని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే.ఈ మేరకు భద్రతా దళాలు నిత్యం దండకారణ్యాన్ని జల్లెడపడుతున్నాయి. ప్రభుత్వం ఒకవైపు నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం కల్పిస్తూ మరోవైపు నక్సల్ గాలింపు ముమ్మరం చేసింది. ఈ ద్విముఖ వ్యూహం బాగానే పని చేసిందని చెప్పవచ్చు. ఇదంతా ఒక్క రోజులోనే జరిగిందనడం పొరపాటు. నిఘా వర్గాలను బలోపేతం చేశారు. భద్రతా దళాల



సాయంతో మావోల పట్టున్న ప్రాంతాలను నిర్వీర్యం చేయగలిగారు. అత్యాధునిక డ్రోన్లు, నిఘా పరికరాలు, కృత్రిమ మేథ, ఉపగ్రహ ఛాయాచిత్రాల వంటి సాయంతో నక్సల్ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయగలుగుతున్నారు. అలాగే నక్సల్స్ ఆర్థిక మూలాలపై కూడా దాడులు జరుగుతున్నాయి. ఎన్ఐఎ, ఇడి వంటి కేంద్ర సంస్థలు కొన్ని కోట్ల రూపాయల నిధులను స్వాధీనం చేసుకుంటున్నాయి.నక్సల్స్‌కు ఆర్థిక సాయం అందిస్తున్న వారిని కూడా కట్టడి చేయగలిగారు.ఇవన్నీ ఒకవైపు సాగిస్తూనే నక్సల్ ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాలు బాగా విస్తరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 2014 నుంచి 2024 మధ్య కాలంలో ఆయా ప్రాంతాల్లో దాదాపు 11,503 కిలోమీటర్ల జాతీయ రహదారులు, 20 వేల కిలోమీటర్ల గ్రామీణ రహదారులు ఏర్పాటయ్యాయి. దీనివల్ల అక్కడి ప్రజల జీవన విధానాల్లో, ఆర్థిక పరిస్థితుల్లో చాలా మార్పులు వచ్చాయి. వెయ్యికి పైగా బ్యాంకు శాఖలు, 937 ఎటిఎంల ఏర్పాటుతో ఆయా ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు ముమ్మరం అయ్యాయి. 20042014 మధ్యకాలంతో పోలిస్తే ఇప్పుడు హింసాత్మక సంఘటనలు సగానికి సగం తగ్గాయి. ఏడాది కాలంలోనే చత్తీస్‌గఢ్ ప్రాంతంలో 380 మంది నక్సల్స్ ప్రాణాలు కోల్పోయారు.1194 మంది అరెస్టు కాగా, 1045 మంది లొంగిపోయారు. వాస్తవంగా చెప్పాలంటే నక్సలిజ ప్రభావం చాలా వరకు తగ్గిందనే చెప్పవచ్చు. ఒకప్పుడు మావోయిజానికి ఆదివాసీ యువకులు విపరీతంగా ఆకర్షితులయ్యేవారు. కానీ అప్పటి పరిస్థితులు ఇప్పుడు లేవు. భూస్వాములకు వ్యతిరేకంగా వర్గపోరాటం సాగించడమే లక్ష్యంగా నక్సల్స్ సాగుతున్నప్పటికీ చత్తీస్‌గఢ్‌లో ధనిక రైతులే తప్ప భూస్వాములు ఎవరూ లేరు. ఇప్పుడు అటవీ భూముల్లోని ఖనిజాల కోసం ఆరాటం పడుతున్న కార్పొరేట్ సంస్థల పైనే ఆదివాసీలు వర్గ పోరాటం చేయాలి. లేదా కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వ యంత్రాంగంపై పోరాటం చేయాలి. కానీ ఆర్థిక బలోపేతమే ముఖ్యమనుకుంటున్న ప్రజల ఆలోచనలు ఈ పోరాటాలకు కలిసిరావడం లేదు.

ప్రభుత్వ పథకాలపైనే దృష్టి పెడుతున్నారు. ఎన్నికల్లో పాల్గొంటున్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలవడం దీనికి ఉదాహరణ. అలాగే నక్సల్స్ పేరుతో దొరికినవారందరినీ పిట్టల్లా కాల్చి చంపినంత మాత్రాన విప్లవ ఉద్యమాలు ఆగిపోవు, అన్యాయాలు, అక్రమాలు ఎక్కడ జరిగినా ఎదిరించడానికి పోరాటాలు సాగుతూనే ఉంటాయి. బాధితులు, దీనులు, అణగారిన ప్రజలు తమ తరపున పోరాడే వారికి ఆశ్రయం కల్పిస్తూనే ఉంటారు. విప్లవ భావజాలంతో మళ్లీ మళ్లీ చైతన్యవంతులవుతూనే ఉంటారు. ఇవన్నీ క్షేత్రస్థాయిలో ప్రభుత్వం పరిశీలిస్తేనే శాంతికి మార్గం ఏర్పడుతుంది.

# నిజాయితీ లేని టారిఫ్ హంగామా

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొద్ది వారాలుగా ప్రపంచాన్నంతా బెదిరిస్తున్నట్లుగానే ఈ నెల 2న కొత్త టారిఫ్‌ల జాబితా ప్రకటించారు. ఆ రోజుకు ముందు కొన్ని దేశాలపై అప్పుడొకటి ఇప్పుడొకటి, అపుడో దేశం ఇపుడో దేశం అన్న పద్ధతిలో జరిగిన దిగుమతి సుంకాల పెంపు జాబితాలో ఏప్రిల్ 2న ఒకేసారి 180కి పైగా దేశాలు చేరాయి. వాటిలో తమ మిత్ర దేశాలు ప్రత్యర్థులు, పెద్ద దేశాల నుంచి మొదలుకొని మనం ఎన్నడూ పేరైనా వినని టొకెలావ్ (జనాభా 1,500), స్వాల్‌బార్డ్ (జనాభా 2,500) వంటి పసిఫిక్ ద్వీప దేశాల వరకు ఉన్నాయి. సుంకాల హెచ్చింపు శాతాలు 10 నుంచి ఏకంగా 54 వరకు కనిపిస్తాయి. అనగా ట్రంప్ ఈ విషయంలో తరతమ భేదం చూపించలేదన్న మాట.సుంకాల పెంపుదల నుంచి పూర్తిగా మినహాయించిన దేశాలు రష్యా, క్యూబా, బెలారూస్, ఉత్తర కొరియాలు. దాని అర్థం పూర్తిగా మినహాయింపు అని కాదు. వాటిపై ఇప్పటికే భారీ స్థాయిలో సుంకాలు, వందల కొద్దీ ఆర్థిక ఆంక్షలు ఉండగా ఇంకా అవరసం లేదన్నది ట్రంప్ అధికారుల ఇచ్చిన వివరణ. వారు చెప్పకుండా వదిలిన మాట మరొకటి ఉంది. ఆయా దేశాలతో అమెరికా వాణిజ్యం ఇప్పటికే కనిష్ఠ స్థాయికి తగ్గిపోయింది. అందువల్ల, మరిన్ని సంకాలకు అర్థం ఉండదు. మరి అమెరికా నుంచి ఎగుమతులు తప్ప, దిగుమతులంటూ అంతగా లేని టొకెలావ్, స్వాల్‌బార్డ్ వంటి పిపీలిక దేశాలపై పెంచటం ఎందుకు? అమెరికన్ అధికారులకు ఏమైనా తర్కం ఉందేమోగాని, మనకేమీ తోచదు.దిగుమతి సుంకాల పెంపుదల గురించి ట్రంప్ ఒక మాట అన్నారు. ఇతరుల ఉత్పత్తులపై తమ సుంకాలు చాలా తక్కువ కాగా, తమ ఉత్పత్తులపై ఇతర దేశాలు పెద్ద మొత్తంలో విధిస్తున్నాయని, కనుక అందుకు బదులుగా మాత్రమే తామిపుడు పెంచుతున్నామని, ఆ పని కూడా “న్యాయమైన రీతిలో, ఎంతో దయ చూపుతూ” చేస్తున్నామన్నారు. ఒక కోణంలో చూస్తే అట్లాగే చేసారు కూడా. మొత్తం దేశాలు, అవి వేసే సుంకాల శాతం, ఇపుడు ట్రంప్ పెంచిన తర్వాత ఉండే సుంకాల శాతాలను గమనిస్తే అట్లాగే అనిపిస్తుంది కూడా. ఉదాహరణకు భారతదేశం పరిస్థితినే చూస్తే, మనం వేసే సుంకాల సరాసరి 52 శాతం. ఇపుడు ట్రంప్ పెంచిన తర్వాత మన ఎగుమతులపై అమెరికన్ సుంకాల సగటు 26 శాతం అవుతుంది. మొత్తం అన్ని దేశాల పరిస్థితి కూడా అంతే అయినట్లు జాబితా చూపుతున్నది. ఇది అంతా కూడా ఇతరులు వేసే సుంకాలలో ట్రంప్ సుంకాలు సుమారు 50 శాతం మేర మాత్రమే అవుతున్నాయి. ట్రంప్ “న్యాయమైన రీతిలో, ఎంతో దయ చూపుతూ” అన్నమాటల అర్థం ఇదేననుకోవాలి. తాము ఏప్రిల్ 2న ప్రకటించబోయే సుంకాలు ఇతర దేశాల సుంకాలకు” సరి సమానంగా” ఉంటాయని ట్రంప్ చెప్తూ వచ్చారు. కాని ఆ హెచ్చింపు ఇపుడు ఆ స్థాయిలో గాక “సగం మేరకు” మాత్రమే ఉంటున్నదని ఆయన 2వ తేదీన వివరించబూనారు. గణాంకాలకు పరిమితమై చూస్తే అది నిజమే కూడా.అమెరికా అధ్యక్షుని ప్రకటన, ఇతరత్రా ఇందుకు సంబంధించిన వివరాలలోకి వెళ్లే ముందు మనం అర్థం చేసుకోవలసిన విషయాలు కొన్నున్నాయి. తను పేర్కొంటున్నట్లు అమెరికా సుంకాలు తక్కువ, ఇతరుల సుంకాలు ఎక్కువ అయ్యే పరిస్థితి అసలు ఎందుకు వచ్చింది? ఎప్పటి నుంచి? ఆ పరిస్థితి అమెరికా నాయకత్వానికి, మార్కెట్లకు, ఆర్థిక వ్యవస్థకు ఇపుడు కొత్తగా తెలియవచ్చిందా? గతం నుంచే తెలిసినా ఇంత వరకు పట్టించుకోనిది ఎందుకు? ఇపుడు సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం ఏమొచ్చింది? సుంకాలు హెచ్చింపుతో అమెరికా వాణిజ్య లోటు సమస్య, ఉత్పత్తి రంగ సమస్య, ఆర్థిక లోటు సమస్యల వంటివి పరిష్కారమవుతాయా? లేక ఈ అనిశ్చయ పరిస్థితులు ఆ సమస్యలను మరింత పెంచినా పెంచవచ్చునా?ఈ మౌలిక ప్రశ్నలపై ట్రంప్, ఆయన సలహాదారుల ఎటువంటి మేధోమథనాలు జరిపారో మనకు తెలియదు.బయటకు మాత్రం వారి ప్రకటనలు, చర్యలు మాత్రం కనిపిస్తున్నాయి.అట్లాగే, ఇటువంటి చర్యలతో అమెరికా ఆర్థిక వ్యవస్థ “తిరిగి” గొప్పగా మారుతుందని, మళ్లీ “స్వర్ణయుగం” వస్తుందని అమెరికన్ ప్రజలకు, పారిశ్రామిక వాణిజ్య వర్గాలకు కూడా హామీ ఇస్తున్నారు. ఆ దృష్టితోనే ట్రంప్ ఏప్రిల్ 2 ను తమ దేశానికి “విముక్తి దినం” అని ఆర్భాటంగా ప్రకటించారు. కాని, తనకు ప్రత్యేకంగా వ్యతిరేకులు కాని ఆర్థిక రంగ నిపుణులు ఎందరో అమెరికాలో, బయటి ప్రపంచంలో కూడా ఆయనతో ఏకీభవించటం



లేదు. చివరకు ఏమయేదీ కాలమే చెప్పగలదు. ఒకసారి గతంలోని వెళితే, అమెరికా అధ్యక్షుడు చెప్తున్న పరిస్థితులకు కారణాలు అర్థమవుతాయి. ఆ పరిస్థితులు అమెరికా, యూరప్ సహా మొత్తం పాశ్చాత్య ప్రపంచానివి కూడా.అవి సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ వ్యవస్థ, వలసవాదం నయా వలసవాదం, ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్, డబ్లుటిఒ సాధనాలుగా, తమ ఆర్థిక సైనిక శక్తులను ఆధారం చేసుకుంటూ నేటికీ అనుసరిస్తున్న విధానాలలో కనిపిస్తాయి. ఈ మాటలన్నీ స్వయంగా పలువురు పాశ్చాత్య ఆర్థికవేత్తలు ఎప్పటి నుంచో చెప్తున్నవే.మనకు చీమ కథ ఒకటున్నది. చీమ కుట్టిన పిల్లవాడు ఏడుస్తుంటాడు. చీమా చీమా ఎందుకు కుట్టావనే ప్రశ్నతో మొదలై వెనుకకు వెళ్ళే ఆ కథ ఏమిటో తెలిసిందే. అది ప్రస్తుతం ట్రంప్ కథకు సరిగా వర్తిస్తుంది. ఆ కథను ముందు వర్తమానంతో మొదలు పెట్టి వెనుకకు వెళదాము. అమెరికా సుంకాలు తక్కువగా, ఇతరులవి ఎక్కువగా ఎందుకున్నాయన్నది మొదటి ప్రశ్న.తక్కువ వేయమని అమెరికాను ఎవరూ కోరలేదు. స్వయంగా నిర్ణయించుకున్నారు. అందువల్ల కొన్ని సమస్యలు ఉన్నట్లు కొన్ని హెచ్చరికలు వచ్చినా రిపబ్లికన్లు, డెమోక్రాట్లు కూడా కొనసాగించారు. ఎందుకు? సులభంగా చెప్పాలంటే, ఇతర దేశాల ఉత్పత్తులు వస్త్రాల నుండి కార్ల వరకు ఏవైనా సరే, తక్కువ సుంకాలు వేసిన పక్షంలో అమెరికన్ వినియోగదార్లకు తక్కువ ధరలలో లభిస్తాయి. తమ డాలర్ విలువ చాలా ఎక్కువ, తలసరి ఆదాయంలో తాము అగ్రస్థాయి దేశాలలో ఒకటిగా ఉన్నాము గనుక, అందుకు తగినట్లు అమెరికా సంపదలను, డాలర్ విలువను పలు విధాలుగా నిలబెట్టుకుంటున్నందున, తక్కువ సుంకాలతో అందరికీ అన్నీ సుఖాలే తప్ప కష్టాలేమీ లేవు. ఆ విధంగా సాగాయి ఆలోచనలు. ఇందుకు మరొకటి తోడైంది.మెరికాకు శాస్త్ర సాంకేతిక రంగాలు, ఉత్పత్తి వాణిజ్య రంగాలు, అవసరమైన పెట్టుబడుల, ప్రపంచం నలుమూలల నుంచి నయానో భయానో సంపాదించే వనరులు పుష్కలంగానే ఉండేవి. వీటన్నింటితోనే వారు బ్రిటన్ వాణిజ్య సామ్రాజ్యాన్ని 19వ శతాబ్దం చివరి నుంచే మెల్లగా వెనుకకు నెడుతూ, రెండవ ప్రపంచ యుద్ధం (193945) ముగిసే నాటి నుంచి వేగంగా ముందుకుపోయారు. అట్లా కొన్ని దశాబ్దాలు గడిచినాక తమ వద్ద జీవన ప్రమాణాలు గణనీయంగా పెరిగి, సిబ్బంది జీతభత్యాలు ఉత్పత్తి ఖర్చులు పారిశ్రామిక వాణిజ్య రంగానికి “భరింపలేనట్లు” తయారు కావటంతో ఆ రెండు రకాల ఖర్చులను తగ్గించుకునేందుకు పరిశ్రమలను, %-%తద్వారా ఉత్పాదనలు చేసే ఉద్యోగ ఉపాధులను పేద, వర్ధమాన దేశాలకు తరలించారు. అక్కడి నుంచి చవకగా దిగుమతులు తెచ్చుకున్నారు. పాశ్చాత్య ప్రపంచంలో ముఖ్యంగా అమెరికాలో ప్రజలు వినియోగదారీ తత్త్వానికి, జీవన విధానానికి బాగా అలవాటుపడిపోయారు.అందుకు వీలుగా ఉండేందుకే స్వయంగా అమెరికన్ ప్రభుత్వాలే ఇంతకాలం తక్కువ సుంకాలు విధించాయి. ఇతర దేశాలు తమ ఉత్పత్తులపై ఎక్కువ సుంకాలు వేసినా అమెరికాకు బాధ కలగలేదు. పైగా ఇతర దేశాల నుంచి కీలక వనరులను చవకగా రాబట్టడం, ఆర్థికాది సర్వీస్ రంగాలలో పైచేయి డాలర్ ఆధిపత్యం, విపరీత స్థాయిలో ఆయుధ వ్యాపారాలు, టెక్నాలజీ ఉత్పత్తు, వైద్యరంగ ఎగుమతి ధరలు వందల రెట్లలో ఉంచటం ద్వారా లాభాల స్థాయిని నిలబెట్టుకుంటూ వస్తున్నారు. ఇతర దేశాలు తమను “పీల్చి పిప్పిచేస్తున్నా” యనే ట్రంప్ ఫిర్యాదులు ఎట్లున్నా, అసలు వాస్తవాలు ఇవి.కనుకనే, ఇతరులు ఎంత “పీల్చినా” అమెరికా ఇంతటి ధనిక, బలమైన అగ్రరాజ్యంగా కొనసాగుతున్నది.మరి ట్రంప్‌కు ఎందుకీ ఫిర్యాదులు? అవి నిరాధారమా? ఎంతమాత్రం కాదు. కాకపోతే అవి స్వయంకృతం. చరిత్రలో ఏ మహా శక్తివంతమైన సామ్రాజ్యం కూడా శాశ్వతంగా నిలవలేదు. ప్రతి దానికీ కాలక్రమంలో ఏవో కొన్ని బలహీనతలు ఎదురవుతూ వచ్చాయి. వాటిలో అంతర్గత లోపాల వల్ల సృష్టి అయినవి కొన్నయితే, బయటి పరిణామాల వల్ల ఎదురైనని కొన్ని. అమెరికా విషయానికి, అందుకు అనుబంధంగా యూరప్ విషయానికి వచ్చినట్లయితే, అవి ఒకప్పటి స్థాయిలో తమంత తాముగా, అంతర్గతమైన వృద్ధిని సాధించటం లేదు. బయటి ప్రపంచాన్ని చూస్తే వేర్వేరు ఖండాలలో పలు దేశాలు ముఖ్యంగా 21వ శతాబ్ది కాలం నుంచి గణనీయంగా తమంతట తాము అభివృద్ధి చెందుతున్నాయి.వాటికి తమ స్వంత లక్షాలు, స్వాభిమానాలు ఏర్పడుతున్నాయ. ఒకప్పటివలే ప్రతి దానికీ పాశ్చాత్య ఆధిపత్యం పట్ల తలలూటం లేదు. ఈ పరిణామాల నుంచి పుట్టుకు వచ్చిందే బహుళ ధ్రువ ప్రపంచ భావన. ‘బ్రిక్స్’ వంటి ప్రత్యామ్నాయ ఆర్థిక వ్యవస్థ. ఐక్యరాజ్యసమితి, ప్రపంచ బ్యాంక్, ఐఎంఎఫ్, డబ్లుటిఒలను సంస్కరించాలనే డిమాండ్లు. ఒకవైపు తమ ఆర్థిక విధానాల లోటుపాట్ల కారణంగా విపరీతంగా పెరుగుతున్న వాణిజ్య లోటు, పారిశ్రామిక, ఉపాధి కల్పనాపరమైన బలహీనతలు, మరొకవైపు బహుళ ధ్రువ ప్రపంచం రూపుతీసుకుంటూ తమకు సవాలుగా మారుతున్న తీరు అమెరికన్లను, యూరోపియన్లకు కొంత కాలంనుంచే ఆందోళనలను కలిగిస్తున్నాయి. ఏమి చేసైనా సరే తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవాలన్నది వారి పట్టుదల. పాశ్చాత్య ప్రపంచానికి నాయకత్వ స్థానంలో ఉన్న అమెరికా మొదట అందుకు చొరవ తీసుకోవాలి.

# ముంబై పై లక్నో విజయం









ఐపిఎల్‌లో భాగంగా శుక్రవారం ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ 12 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించింది. చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో లక్నో చిరస్మరణీయ విజయాన్ని సొంతం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. ఓపెనర్లు మిఛెల్ మార్ష్, ఐడెన్ మార్‌క్రమ్ జట్టుకు శుభారంభం అందించారు. కీలక ఇన్నింగ్స్ ఆడిన మార్ష్ 31 బంతుల్లోనే 9 ఫోర్లు, రెండు సిక్స్‌లతో 60 పరుగులు చేశాడు. మార్‌క్రమ్ 4 సిక్స్‌లు, రెండు ఫోర్లతో 53 పరుగులు సాధించాడు. ఆయూష్ బడోని (30), డేవిడ్ మిల్లర్ (27) పరుగులు చేశారు. ముంబై బౌలర్లలో హార్దిక్ ఐదు వికెట్లను పడగొట్టాడు. తర్వాత లక్షఛేదనకు దిగిన ముంబై ఇండియన్స్ నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 191 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది. సూర్యకుమార్ యాదవ్ (67), నమన్ ధీర్ (46) రాణించిన ఫలితం లేకుండా పోయింది.ఐపిఎల్‌లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో లక్నో ఆటగాడు మిచెల్ మార్ష్ తన బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో ముంబై టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడంతో తొలుత బ్యాటింగ్‌కి దిగిన లక్నో జట్టుకు మార్ష్ శుభారంభాన్ని అందించాడు. బౌలర్ ఎవరైనా కానీ.. బంతిని బౌండరీ దాటిస్తూ.. బౌలర్లకు చుక్కలు చూపించాడు. గత మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసిన అశ్వనీ కుమార్ బౌలింగ్‌లోనూ మార్ష్ చితక్కొట్టాడు. దీంతో 27 బంతుల్లోనే అర్ధశతకాన్ని సాధించాడు. అయితే విఘ్నేశ్ పుత్తూర్ వేసిన 7వ ఓవర్ చివరి బంతికి మార్ష్(60), విఘ్నేశ్‌కే క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. ఫలితంగా లక్నో 8 ఓవర్లు ముగిసేసరికి ఒక వికెట్ నష్టానికి.. 88 పరుగులు చేసింది. క్రీజ్‌లో మార్క్‌రం (15) పూరన్(11) ఉన్నారు.





## పాయింట్ల పట్టిక

| జ | మ్యా | గె | ఓ | పా | ర.రే |
|---|---|---|---|---|---|
| పంజాబ్ | 2 | 2 | 0 | 4 | 1.48 |
| ఢిల్లీ | 2 | 2 | 0 | 4 | 1.32 |
| బెంగళూరు | 3 | 2 | 1 | 4 | 1.14 |
| గుజరాత్ | 3 | 2 | 1 | 4 | 0.80 |
| కోల్‌కతా | 4 | 2 | 2 | 4 | 0.07 |
| ముంబై | 3 | 1 | 2 | 2 | 0.30 |
| లక్నో | 3 | 1 | 2 | 2 | -0.15 |
| చెన్నై | 3 | 1 | 2 | 2 | -0.77 |
| రాజస్థాన్ | 3 | 1 | 2 | 2 | -1.11 |
| హైదరాబాద్ | 4 | 1 | 3 | 2 | -1.61 |

నోట్: జ-జట్టు, మ్యా. మ్యాచ్, గె-గెలుపు, ఓ-ఓటమి, పా-పాయింట్లు, ర.రే-రన్‌రేట్

# రాజాసాబ్.. అంత తక్కువంచనా వేయొద్దేమో..



ప్రభాస్ మారుతి దర్శకత్వంలో సినిమా చేస్తున్నాడు అనగానే ఓ వర్గం ఫ్యాన్స్ అయితే చాలా నిరుత్సాహపడ్డారు. కమర్షియల్ సినిమాలు చేస్తూ వచ్చిన మారుతి బాక్సాఫీస్ వద్ద కొన్ని మంచి లాభాలను అందించే చిత్రాలను అందించాడు. అయితే అతను అదే తరహాలో వెళ్లడంతో కొన్ని డిజాస్టర్లు కూడా ఎదురయ్యాయి. చివరగా వచ్చిన మంచిరోజులొచ్చాయి, పక్కా కమర్షియల్ సినిమాలు మరింత దారుణంగా డిజాస్టర్ అయ్యాయి. అయితే ప్రభాస్ రేంజ్ కు తగ్గట్టుగా అతను సరైన కంటెంట్ అందించకపోవచ్చు అని మరికొందరు నెగిటివ్ గానే రియాక్ట్ అయ్యారు. ఇక ఫ్యాన్స్ లో ఆ భావాలను మెల్లమెల్లగా తగ్గించాలి అనుకున్నారో ఏమో కానీ ప్రాజెక్టును అయితే అఫీషియల్ గా ప్రకటించకుండా సైలెంట్ గా మొదలుపెట్టేశారు. ఒక విధంగా ఇంత సైలెంట్ గా ఇప్పటివరకు ఏ ఏ స్టార్ హీరో సినిమాను మొదలుపెట్టలేదు అని చెప్పవచ్చు. ఇక ఒక్కొక్క అప్డేట్ అందిస్తూ వచ్చిన చిత్ర నిర్మాణ సంస్థ పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ తప్పకుండా కంటెంట్ మాత్రం ఫ్యాన్స్ అంచనాలకు తగ్గట్టుగానే ఉంటుంది అని భరోసా ఇస్తూ వచ్చారు. ఇక మారుతి కూడా పలు ఇంటర్వ్యూలలో ఎక్కువగా దాని గురించి మాట్లాడకుండా ఫ్యాన్స్ కోరుకునే విధంగానే సినిమా ఉంటుంది అని సరికొత్త కంటెంట్ కూడా అందులో ఉంటుంది అని చెప్పుకుంటూ వచ్చాడు. ఇక వాళ్ళు ఎంత చెప్పినా కూడా నెగిటివ్ గా కామెంట్ చేసే వాళ్ళు చేస్తూనే ఉన్నారు. ఇక వాటిని పట్టించుకోని మేకర్స్ మొత్తానికి ఫస్ట్ లుక్ పోస్టర్ తో పరవాలేదు అనిపించారు. ఈ సినిమా హారర్ ప్లస్ కామెడీ ఎంటర్టైనర్ గా ఉండబోతోంది అని ముందుగానే హింట్ అయితే వచ్చింది. ఇక రీసెంట్ గా నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మరో క్లారిటీ ఇచ్చారు. ఇక సినిమా అయితే విజువల్ వండర్ అనేలా వెండితెరపై హైలెట్ అవుతుంది అంటూ తప్పకుండా అంచనాలకు తగ్గట్టుకుని ఉంటుంది అని తెలిపారు. అలాగే కల్కి సినిమా ముందుగా రాబోతోంది కాబట్టి ఇప్పుడే అప్డేట్స్ ఇవ్వడం కరెక్టు కాదు అనే ఆలోచనతో కంటెంగ్ వదలట్లేదు అని విజయేంద్రప్రసాద్ తెలియజేశారు. సినిమాలో హై విజువల్స్ ఉంటాయని ఆయన క్లారిటీ ఇవ్వడంతో సినిమాను అంత తక్కువగా అంచనా వేయడానికి లేదు అనే విధంగా మరికొందరు ఫ్యాన్స్ పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు.

ఏదేమైనా మారుతి మాత్రం తన కెరీర్ లోనే మొదటిసారి అతిపెద్ద ప్రాజెక్టు చేస్తుండడంతో చాలా జాగ్రత్తలు తీసుకొని ఉంటాడు అని చెప్పవచ్చు. అందులోనూ ప్రభాస్ సినిమా కాబట్టి ఇది సక్సెస్ అయితేనే కెరీర్ మరో లెవెల్లో ఉంటుంది అని అతనికి బాగా తెలుసు. దీంతో పెన్నుకు గట్టిగానే పవర్ పట్టినట్లుగా అనిపిస్తోంది. మరి ఈ సినిమా ఆ స్థాయిలో క్లిక్ అవుతుందో లేదో తెలియాలి అంటే రాబోయే అప్డేట్స్ బట్టి అర్థమవుతుంది. ఇక సినిమాను 2025 సంక్రాంతికి విడుదల చేయాలి అని ఆలోచనలో ఉన్నారు.రాజాసాబ్.. అంత తక్కువంచనా వేయొద్దేమో.. ప్రభాస్ మారుతి దర్శకత్వంలో సినిమా చేస్తున్నాడు అనగానే ఓ వర్గం ఫ్యాన్స్ అయితే చాలా నిరుత్సాహపడ్డారు. కమర్షియల్ సినిమాలు చేస్తూ వచ్చిన మారుతి బాక్సాఫీస్ వద్ద కొన్ని మంచి లాభాలను అందించే చిత్రాలను అందించాడు. అయితే అతను అదే తరహాలో వెళ్లడంతో కొన్ని డిజాస్టర్లు కూడా ఎదురయ్యాయి. చివరగా వచ్చిన మంచిరోజులొచ్చాయి, పక్కా కమర్షియల్ సినిమాలు మరింత దారుణంగా డిజాస్టర్ అయ్యాయి. అయితే ప్రభాస్ రేంజ్ కు తగ్గట్టుగా అతను సరైన కంటెంట్ అందించకపోవచ్చు అని మరికొందరు నెగిటివ్ గానే రియాక్ట్ అయ్యారు. ఇక ఫ్యాన్స్ లో ఆ భావాలను మెల్లమెల్లగా తగ్గించాలి అనుకున్నారో ఏమో కానీ ప్రాజెక్టును అయితే అఫీషియల్ గా ప్రకటించకుండా సైలెంట్ గా మొదలుపెట్టేశారు. ఒక విధంగా ఇంత సైలెంట్ గా ఇప్పటివరకు ఏ ఏ స్టార్ హీరో సినిమాను మొదలుపెట్టలేదు అని చెప్పవచ్చు. ఇక ఒక్కొక్క అప్డేట్ అందిస్తూ వచ్చిన చిత్ర నిర్మాణ సంస్థ పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ తప్పకుండా కంటెంట్ మాత్రం ఫ్యాన్స్ అంచనాలకు తగ్గట్టుగానే ఉంటుంది అని భరోసా ఇస్తూ వచ్చారు. ఇక మారుతి కూడా పలు ఇంటర్వ్యూలలో ఎక్కువగా దాని గురించి మాట్లాడకుండా ఫ్యాన్స్ కోరుకునే విధంగానే సినిమా ఉంటుంది అని సరికొత్త కంటెంట్ కూడా అందులో ఉంటుంది అని చెప్పుకుంటూ వచ్చాడు. ఇక వాళ్ళు ఎంత చెప్పినా కూడా నెగిటివ్ గా కామెంట్ చేసే వాళ్ళు చేస్తూనే ఉన్నారు. ఇక వాటిని పట్టించుకోని మేకర్స్ మొత్తానికి ఫస్ట్ లుక్ పోస్టర్ తో పరవాలేదు అనిపించారు. ఈ సినిమా హారర్ ప్లస్ కామెడీ ఎంటర్టైనర్ గా ఉండబోతోంది అని ముందుగానే హింట్ అయితే వచ్చింది. ఇక రీసెంట్ గా నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మరో క్లారిటీ ఇచ్చారు. ఇక సినిమా అయితే విజువల్ వండర్ అనేలా వెండితెరపై హైలెట్ అవుతుంది అంటూ తప్పకుండా అంచనాలకు తగ్గట్టుకుని ఉంటుంది అని తెలిపారు. అలాగే కల్కి సినిమా ముందుగా రాబోతోంది కాబట్టి ఇప్పుడే అప్డేట్స్ ఇవ్వడం కరెక్టు కాదు అనే ఆలోచనతో కంటెంగ్ వదలట్లేదు అని విజయేంద్రప్రసాద్ తెలియజేశారు. సినిమాలో హై విజువల్స్ ఉంటాయని ఆయన క్లారిటీ ఇవ్వడంతో సినిమాను అంత తక్కువగా అంచనా వేయడానికి లేదు అనే విధంగా మరికొందరు ఫ్యాన్స్ పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. ఏదేమైనా మారుతి మాత్రం తన కెరీర్ లోనే మొదటిసారి అతిపెద్ద ప్రాజెక్టు చేస్తుండడంతో చాలా జాగ్రత్తలు తీసుకొని ఉంటాడు అని చెప్పవచ్చు. అందులోనూ ప్రభాస్ సినిమా కాబట్టి ఇది సక్సెస్ అయితేనే కెరీర్ మరో లెవెల్లో ఉంటుంది అని అతనికి బాగా తెలుసు. దీంతో పెన్నుకు గట్టిగానే పవర్ పట్టినట్లుగా అనిపిస్తోంది. మరి ఈ సినిమా ఆ స్థాయిలో క్లిక్ అవుతుందో లేదో తెలియాలి అంటే రాబోయే అప్డేట్స్ బట్టి అర్థమవుతుంది. ఇక సినిమాను 2025 సంక్రాంతికి విడుదల చేయాలి అని ఆలోచనలో ఉన్నారు.

# గరుడ రెక్కల్లో చిక్కుకున్న చిట్టి గువ్వ





సృజనాత్మకతకు అంతూ దరీ లేదు. ఫ్యాషన్ అండ్ ట్రెండ్స్ ని ఫాలో అవ్వడంలో ప్యారిస్ హంసరాణులను మించి పోతున్నారు సౌతిండియన్ క్వీన్స్. అమెజాన్ ప్రైమ్ ఈరోజు నిర్వహించిన తాజా ఈవెంట్లో సమంత రూత్ ప్రభు స్టన్నింగ్ లుక్ తో కట్టి పడేసింది. అనుష్క శర్మ, దీపిక పదుకొనే, సోనమ్ లతో పోటీపడుతూ సామ్ ఫ్యాషన్ ప్రపంచంలో దూసుకుపోతోందనడానికి ఇది మచ్చుతునక. తాజాగా సామ్ తన ఇన్ స్టాలో షేర్ చేసిన ఫోటోషూట్ దుమ్ము లేపుతోంది. ఈ కొత్త అవతార్ కోసం కోసం సమంత టీమ్ ఎంపిక చేసిన టాప్ నిజానికి టాప్ లేపేసిందని చెప్పాలి. ఈ లుక్ లో సామ్ పక్షి రాణిని తలపించింది. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే గరుడ పక్షి రెక్కల్లో చిక్కుకున్న అందమైన చిట్టి గువ్వలా కనిపించింది. సామ్ తాజా అవతార్ ఇప్పుడు అంతర్జాలంలో హీటెక్కిస్తోంది. దీనికి %--%నమ్మశక్యం కాని కృతజ్ఞతలు%--% అంటూ సామ్ ప్రేమను కురపిస్తూ లవ్ ఈమోజీని షేర్ చేసింది. చసిటాడెల్ చహనీబన్నీ అంటూ అప్ కమ్ ఓటీటీ సిరీస్ ని ప్రమోట్ చేసే ట్యాగుల్ని జోడించింది. నా అద్భుతమైన దుస్తులకు ధన్యవాదాలు అంటూ క్రేషా బజాన్ బ్రాండ్ కి కృతజ్ఞతలు తెలియజేసింది. నువ్వు నన్ను అందంగా ఉండేలా చేశావు.. క్రేషాను కీర్తించింది. తనకు ఎంపిక చేసిన ఆభరణాలు %d% వాచ్ క్రెడిట్ బల్గరీకి చెందుతుంది. జుకాల్కర్ స్టైలింగ్ చేయగా, అప్నీ రామ్ భయ్యా మేకప్ కోసం వర్క్ చేసారు. రోహిత్ భట్కర్ హెయిర్ స్టైలిష్ట్. సమంత ప్రస్తుతం సిటాడెల్ భారతీయ వెర్షన్ ప్రమోషన్స్ తో బిజీ అయింది. దీనికోసం గురూజీ కరణ్ జోహార్ సారథ్యంలో భారీ ప్రమోషనల్ వేడుకకు తెర తీసింది. ఇకపై సమంత దీనిపైనే ఫోకస్ చేస్తుంది. అలాగే బాలీవుడ్ లో తదుపరి ప్రాజెక్టుల గురించి ఈ ప్రమోషన్స్ లో ఓపెనవుతుందని భావిస్తున్నారు.

# చూపుల్తో నిషా ఎక్కించేస్తుంది..!



బాలీవుడ్ లో దీపికా పదుకొనే, అలియా భట్ లకు ఆల్టర్నేట్ గా మారుతుంది క్రేజీ బ్యూటీ కియరా అద్వాని. ఫగ్లీ తో బాలీవుడ్ కెరీర్ మొదలు పెట్టిన కియరా అద్వాని ఒక్కో మెట్టు ఎక్కుతూ స్టార్ రేంజ్ కి వెళ్లింది. సినిమా ఎలాంటిదైనా తను లీడ్ రోల్ కాకపోయినా తనకు ఇచ్చిన పాత్ర పర్ఫెక్ట్ గా చేస్తూ ఆడియన్స్ ని మెప్పిస్తూ వచ్చింది కియరా. అందుకే అమ్మడు ఇప్పుడు అక్కడ టాప్ ప్లేస్ లో దూసుకెళ్తుంది. హిందీతో పాటు తెలుగులో కూడా రెండు సినిమాలు చేసి ఇక్కడ ఆడియన్స్ కు ఫేవరెట్ గా మారింది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాగా వస్తున్న గేమ్ చేంజర్ లో నటిస్తున్న కియరా హృతిక్ రోష, ఎన్.టి.ఆర్ కలిసి చేస్తున్న వార్ 2 లో కూడా ఛాన్స్ అందుకుంది. దీపికా, అలియా, జాన్విలను దాటి ఈ ఛాన్స్ తన దాకా వచ్చిందంటే కియరా క్రేజ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. ఓ పక్క సినిమాల్లో ఎంత బిజీగా ఉంటున్నా సోషల్ మీడియా ఫాలోవర్స్ కోసం ఎప్పటికప్పుడు కొత్త ఫోటో షూట్స్ తో అలరిస్తుంది కియరా. లేటెస్ట్ గా అమ్మడి లైట్ బ్లూ కలర్ మోడ్రన్ డ్రెస్ తో ఫాలోవర్స్ ని మంత్రముగ్ధుల్ని చేస్తుంది. సినిమాల్లో గ్లామర్ రోల్స్ తో మెప్పిస్తే సరిపోదు ఫాలోవర్స్ ని తమ ఫోటో షూట్స్ తో కూడా అలరించాలని చూస్తున్నారు ఈ తరం కథానాయికలు. అందుకే కాస్త టైం దొరికితే చాలు ఇలా ఫోటో షూట్స్ చేస్తుంటారు. కియరా కూడా తమ ఫాలోవర్స్ ని అసలు డిజప్పాయింట్ చేయకుండా రకరకాల ఫోటో షూట్స్ తో కనువిందు చేస్తుంది. లేటెస్ట్ బ్లూ కలర్ డ్రెస్ లో కూడా తన తొడల అందాలతో అమ్మడి గ్లామర్ షో అదుర్స్ అనిపించేలా చేస్తుంది. కళ్లతోనే కైపెక్కించేలా.. చూపుల్తో నిషా ఎక్కించేస్తుంది కియరా. ఆఫ్టర్ మ్యారేజ్ ఏ హీరోయిన్ అయినా కెరీర్ లో కాస్త వెనుక పడుతుంది. కానీ కియరా మాత్రం ముందు కన్నా వేగంగా దూసుకెళ్తు ంది. సౌత్ నార్త్ అనే తేడా లేకుండా అమ్మడు చేస్తున్న సినిమాలు ఆడియన్స్ ని ఖుషి చేస్తున్నాయి. అదనంగా అమ్మడు చేసే గ్లామర్ షో ఆమె గ్రాఫ్ మరింత పెరిగేలా చేస్తున్నాయి. కియరా క్రేజీ ఫోటో షూట్ చూసి కామెంట్స్ పెట్టడమే ఆమె ఫాలోవర్స్ వంతు అయ్యింది.



# బ్యాక్ పోజ్.. ఛాన్సే లేదన్న మృణాల్!

రెండేళ్ల క్రితం రిలీజైన సీతారామం సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్. ఆ సినిమాలో సీతామహాలక్ష్మి, నూర్జహాన్ రోల్స్ చేసిన ఈ అమ్మడు.. తన నటనతో కట్టిపడేసింది. తెలుగులో స్టార్ క్రేజ్ దక్కించుకుంది. తనకంటూ ప్రత్యేకమైన ఫ్యాన్స్ ను సంపాదించుకంది. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంటూ బిజీగా మారింది. గతేడాది హాయ్ నాన్న మూవీలో నాని సరసన నటించి ఆకట్టుకుంది. ప్రస్తుతం విజయ్ దేవరకొండతో ఫ్యామిలీ స్టార్ మూవీలో యాక్ట్ చేస్తోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా.. ఏప్రిల్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటు తెలుగులో సినిమాలు చేస్తూ.. అటు బాలీవుడ్ తోపాటు కోలీవుడ్ లో కూడా ఛాన్సులు దక్కించుకుంటోంది. చేతినిండా చిత్రాలతో బిజీ బిజీగా గడుపుతోంది. గత ఏడాది ఆరు సినిమాలతో వచ్చిన ఈ బ్యూటీ.. 2024 లో కూడా వరుస మూవీలతో సందడి చేసేందుకు సిద్ధమైంది. మృణాల్ ఠాకూర్ తాజాగా ముంబయిలో జరిగిన ఓ అవార్డుల వేడుకలో పాల్గొంది. అందుకు బ్లాక్ కలర్ టైట్ ఔట్ ఫిట్ ధరించి గ్లామరస్ గా రెడీ అయ్యి వెళ్లింది. వేడుకలో రెడ్ కార్పెట్ పై వాక్ చేసి హొయలు ఒలికించింది మృణాల్. తన అందంతో పాటు నవ్వుతోనే అందరినీ మాయ చేసింది. అందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. అయితే వేడుకలో ఫొటోలకు పోజులిస్తున్న సమయంలో మృణాల్ ఠాకూర్ తో ఓ ఫొటోగ్రాఫర్ కాస్త అతిగా ప్రవర్తించాడు. ఆమె రకరకాల పోజులు ఇస్తుండగా.. సదరు ఫొటోగ్రాఫర్ ఆమె ను ఒకసారి బ్యాక్ పోజ్ ఇవ్వమని అడిగాడు. అందుకు ఆమె ఒక్కసారిగా షాకయ్యి నో చెప్పింది. కానీ అతడు మరోసారి అడిగ్గా.. మృణాల్ కోప్పడకుండా నవ్వుతోనే మళ్లీ నో చెప్పేసింది. ఆ తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయింది.





అంతకుముందు తాను పోజు ఇవ్వకపోయినా.. మీ కెమెరాలు అక్కడికే వెళ్లిపోతాయిగా అని నవ్వుతూ కామెంట్ చేసింది మృణాల్ ఠాకూర్. అందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతోంది. రకరకాలుగా స్పందిస్తున్నారు నెటిజన్లు. ఎలాంటి కోపం తెచ్చుకోకుండా నో చెప్పడం గ్రేట్ అని అంటున్నారు. ఫేస్ లో ఎలాంటి కోపం కనపడనివ్వలేదని కామెంట్లు పెడుతున్నారు.